# కర్నూలు । నంద్యాల వార్త

13 జనవరి 2026 | మంగళవారం | పేజీలు 4


## అక్షర ఆంధ్ర కార్యక్రమంపై..
# వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ

**: నిరక్షరాస్యుల సర్వే, వాలంటీర్ వ్యవస్థ, పరీక్షలపై సమీక్ష**

**నంద్యాల, జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి :** అక్షరాస్యత సాధనలో నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేలా క్షేత్రస్థాయిలో సమన్వయంతో పని చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్ అన్ని జిల్లాల కలెక్టర్ లను సూచించారు. సోమవారం సాయంత్రం ఏపీ సచివాలయం నుంచి అక్షర ఆంధ్ర కార్యక్రమ పురోగతిపై ప్రిన్సిపల్ సెక్రటరీ వయోజన విద్యా శాఖ డైరెక్టర్ పి. రంజిత్ భాష గారితో కలిసి "అక్షరాంధ్ర" పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నంద్యాల కలెక్టరేట్లోని ఎన్ఐసి వీసీ హాల్ నుంచి.. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గారితో పాటు వయోజన విద్య నోడల్ అధికారి భాస్కర్ రెడ్డి తదితరులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్ మాట్లాడుతూ అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన నిరక్షరాస్యుల సర్వే, వాలంటీర్ల సర్వే, లెర్నింగ్ సెంటర్ల నిర్వహణ, సెంటర్లలో బోధన జరుగుతున్న ఫోటోగ్రాఫ్‌లు తదితర అంశాలను సమగ్రంగా సమీక్షించారు. అక్షరాస్యత సాధనలో ప్రతి అంశాన్ని పక్కాగా అమలు చేయాలని, నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేలా క్షేత్రస్థాయిలో సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. అలాగే పరీక్షల నిర్వహణపై కూడా సూచనలు చేశారు.



# శ్రీగిరిలో ప్రారంభమైన.. సంక్రాంతి.. బ్రహ్మోత్సవాలు..!





**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి12, ప్రభాతవార్త**

శ్రీశైలక్షేత్రంలో మకర సంక్రమణ పుణ్యకాలాన్ని పురస్కరించుకోని పంచాహ్నిక దీక్షతో నిర్వహించ పబడే సంక్రాంతి బ్రహ్మోత్సవాలు సోమవారం నాడు వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీస్వామి అమ్మవార్ల ఉభయ దేవాలయాలు విద్యుత్ కాంతులతో వెలుగులు విరజిమ్ముతున్నాయి. ఏడు రోజులపాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాలు 18వ తేదితో ముగియనున్నాయి. లోక కల్యాణం కోసం నిర్వహించబడుతున్న ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజూ జ్యోతిర్లింగస్వరూపుడైన శ్రీమల్లికార్జున స్వామివారికి విశేషర్చనలు, మహాశక్తి స్వరూపిణి అయిన శ్రీభ్రమరాంబాదేవిఅమ్మవారికి ప్రత్యేక పూజలు, నవగ్రహ మండపారాధనలు, కలశార్చనలు, జపాలు, పారాయణలు నిర్వహించ బడుతున్నాయి. ఆగమ శాస్త్రానుసారం జరిపించబడ్డాయి. ఉత్సవ నిర్వహాణలో భాగంగా ముందుగా కార్యనిర్వహాణాదికారి ఎం.శ్రీనివాస రావు దంపతులు,ధర్మకర్తల మండలి సభ్యులు భరద్వాజశర్మ, రమణ, ఉభయ దేవాలయాల ప్రధానార్చకులు, అధికారులు సాంప్రదాయ బద్దంగా ఆలయ ప్రాంగణంలోని స్వామివార్ల యాగశాల ప్రవేశం చేసారు.తదుపరి శివసంకల్పం, గణపతిపూజ, చండీశ్వరపూజ, కంకణపూజ -కంకణధారణ, ఋత్విగ్వరణం, అఖండదీప స్థాపన, సాయంకాలం అంకురార్పణ,ధ్వజారోహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

# ఆర్.ఎం.పి..దోపిడీ.!



- వైద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం..!?
- పుట్టగొడుగుల వెలుస్తున్న ఆర్ఎంపీల కేంద్రాలు..
- ఎంబిబిఎస్ వైద్యులను తలపించే ల్యాబ్ పరీక్షలు..
- వైద్యం పేరుతో ఒ.పీ. ధర పెంపు..

**వైద్యం పేరుతో అమాయకమైన ప్రజలను మోసం చేస్తూ వేలకు వేల రూపాయలు పర్సంటేజ్ ల పేరుతో టెస్టులు వచ్చిరాని చదువులతో నామమాత్రపు వైద్యం అందిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఎంబిబిఎస్ వైద్యులను తలపించే విధంగా ఆత్మకూరు ప్రాంతంలో ఓపి ధర అధికంగా పెంచి దోపిడీ వైద్యాలకు పడుతున్నరు. ఈ నేపథ్యంలోనే జ్వరం, జలుబు, దగ్గు, ఇతర అనారోగ్యలతో ఆర్ఎంపి లను సంప్రదిస్తే వెంటనే ల్యాబ్ టెస్టు రాయనీదే వైద్యం చేయడం లేదు, ప్రస్తుతం సమాజంలో వైద్యం పేరుతో కార్పొరేట్ తరహాలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో ఏర్పాటు చేసి మంచి నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్నారు. ఇదే తరహాలో కొందరు వచ్చిరాని చదువులతో ఆర్ఎంపి వైద్యులు గ్రామాలలో, పట్టణాలలో పుట్టగొడుగుల్లా రోజుకొక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు.**

**ఆత్మకూరు జనవరి 11 ప్రభాతవార్త :** సొసైటీ పేరుతో ప్రజలకు సేవ చేస్తామంటూ రకరకాల మెడిసిన్ మందులతో ప్రజల ప్రాణాలకే ముప్పు తెస్తున్నారు. ప్రస్తుతం వైద్యం కోసం ప్రజలు ఎంతోమంది కార్పొరేట్ హాస్పిటల్ లను సంప్రదిస్తున్నప్పటికీ కొందరు ఆర్ఎంపీలు వైద్యులు రోగుల వెంట వెళ్లి సూపర్ స్పెషాలిటీ తరహాలో ఉన్న వైద్యుల దగ్గర పర్సంటేజీలకు కక్కుర్తి పడుతున్న వైనం వెలుగులోకి వచ్చింది. సమాజానికి మంచి వైద్యం అందించి పేదవారికి అండగా నిలవవలసిన వైద్యులు ప్రతి టెస్ట్ కు అధిక లాభాలు ఆశిస్తూ దోచుకునే కాడికి దాచుకుంటున్నారు. రక్త నమూనా, గల్ల పరీక్ష, ఎక్స రేతో పాటు ఇతర టెస్టులకు వేల రూపాయలు రోగుల నుంచి దోచుకుంటు న్నారు. ఒకవైపు ల్యాబ్ నిర్వాహకులతో ఆర్ఎంపీ వైద్యులు పర్సంటేజీలు తీసుకుం టున్న విషయం అందరికీ తెలిసిందే ! రోగులను పట్టి వైద్య సేవలు అందిస్తూ కనీసం పదో తరగతి కూడా చదవని వారు ఆర్.ఎం.పి వైద్యులం అంటూ సమాజంలో సమాజంలో చలామణి అవుతున్నారు. ఒకప్పుడు పూర్వంలో వైద్యం అందించాలంటే నాడిపట్టి వైద్యం చేసేవారు కాలం మారుతున్న కొద్దీ టెక్నాలజీ పెరిగిపోతున్న నేపథ్యంలో డబ్బు ఆశతో మిడిమిడి జ్ఞానంతో వైద్యాన్ని చేస్తూ జోబులు నింపుకుంటున్నారు. కనీసం అర్హత లేని వైద్య కేంద్రాలు పెట్టుకున్న ఆర్ఎంపీ వైద్యులను గుర్తించి రద్దు చేస్తారా? లేక కొనసాగిస్తారా అనే విషయాన్ని అనే విషయాన్ని వేచి చూద్దాం త్వరలోనే అతి తక్కువ చదువుతో వైద్యం అందిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆర్ఎంపీల వైద్యుల పేర్లు ఆరోగ్య కేంద్రాలతో సహా అన్ని ఆధారాలతో ఆర్.ఎం.పి వైద్యుల దోపిడిపై వరుస కథనాలు..

## నల్లమడలో పర్యటించిన మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి



**నంద్యాల,, జనవరి 12, ప్రభాతవార్త ప్రతినిధిః** సత్యసాయి జిల్లా నల్లమడలో మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి పర్యటించారు. గిన్నిస్ రికార్డు సాధించిన (ఎన్‌హెచ్-544జి) బెంగుళూరు - కడప - విజయవాడ ఎకనమిక్ రహదారిని స్థానిక ఎంపీ బికే పార్థసారథితో కలిసి ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈసందర్భంగా రాజ్ ఫద్ ఇన్ఫ్రాకాన్ ప్రతినిధులు, ఎన్‌హెచ్ఏఐ అండ్ ఆర్ అండ్ బి శాఖ ఉన్నతాధికారుల పనితీరును మంత్రి ప్రశంసించారు.

## పార్టీ కార్యాలయంలోస్వామి వివేకానంద జయంతి



**కర్నూలు హాస్పిటల్ జనవరి 12 ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వామి వివేకానంద జన్మదినాన్ని జిల్లా టిడిపి అధ్యక్షురాలు గుడిశ క్రిష్ణమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి పూల నాగరాజు పాల్గొని స్వామి వివేకానంద గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ భారత ఆధ్యాత్మికతను ప్రపంచానికి పరిచయం చేసిన మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. కార్యక్రమంలో కే నాగేంద్ర సత్రం రామకృష్ణ హనుమంతరావు చౌదరి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్టీసీబస్సు- ద్విచక్రవాహనం ఢీ వ్యక్తి మృతి



**బేతంచెర్ల, జనవరి 12, ప్రభాతవార్తః** పట్టణం నుండి కర్నూలుకు వెళ్లు రహదారిలోని సీతారామాపురం మెట్ట వద్ద సోమవారం ఆర్టీసీ బస్సు- ద్విచక్రవాహనం ఢీకొని చిక్కా పరమేశ్వరప్ప అలియాస్ పెద్దప్ప (55) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందినట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు. మండల పరిధిలోని ఎంబాయి గ్రామానికి చెందిన పరమేశ్వరప్ప ద్విచక్ర వాహనంపై బేతంచెర్ల వైపు వస్తుండగా బేతంచెర్ల నుండి కర్నూలు వైపు వెళ్తున్న ఏపీ21జెడ్ 0540 నంబరు గల అర్టీసీ బస్సు సీతారామాపురం మెట్ట వద్ద ఢీకొంది. దీంతో పరమేశ్వరప్ప అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుని కుతూరు లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

**: ఘన స్వాగతం పలికిన వైసిపి నాయకులు**



**పెద్దకడబూరు జనవరి 12 ప్రభాతవార్త :** మండల పరిధిలో గవిగట్టు గ్రామంలో 9.16 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి సోమవారం ప్రారంభించారు గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు వైసిపి నాయకులు ఘన స్వాగతం పలికారు ముందు గా బంగారమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు పార్టీలకతీతంగా పేద ప్రజలకు సంక్షేమ పథకాల అందించాలని ఆయన కోరారు సర్పంచులకు ఎంపిటిసిలకు పెండింగ్ లో ఉన్న వేతనాలను కూటమి ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభావతి ఏఇ మల్లయ్య వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గ్రామ సర్పంచ్ నాగరాజు బాపులదొడ్డి సర్పంచ్ చిన్న మాదేవ ఆయా గ్రామాల వైసిపి నాయకులు గాది రెడ్డి జాము మూకయ్యా మహాదేవ మూకి రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## స్వామి వివేకానంద స్ఫూర్తితో రాష్ట్రంలో పాలన.: ఎంపీ



**కర్నూలు జనవరి 2 ప్రభాతవార్త ప్రతినిధి:** స్వామి వివేకానంద స్ఫూర్తితో సీ.ఎం చంద్రబాబు పాలన సాగిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తున్నారని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నగరంలోని రాజ్ విహార్ సర్కిల్ వద్ద ఉన్న వివేకానంద విగ్రహానికి పాణ్యం ఎం.ఎల్.ఎ గౌరు చరితా తో కలిసి ఆయన పూలమాలలు వేసి నివాళి అర్పించారు... ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆశయాలను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. యువత నైపుణ్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో సెట్కూరు సీ.ఈ.ఓ డాక్టర్ వేణు గోపాల్, మున్సిపల్ కమిషనర్ విశ్వనాధ్ తదితరులు పాల్గొన్నారు..

# బాధితులకు.. న్యాయం చేస్తాం..!

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 72 ఫిర్యాదులు**



**కర్నూలు, జనవరి 12, ప్రభాతవార్త :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, చట్టప్రకారం పరిష్కారం చూపాలని డిఐజి, కర్నూలు జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులను ఆదేశించారు. కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి, ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి మొత్తం 72 ఫిర్యాదులు అందాయి. అందులో ముఖ్యమైనవి ఇవి: హైదరాబాద్ మియాపూర్‌కు చెందిన కొరటాని శివ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి రూ.4 లక్షలు తీసుకొని జాబ్ ఆఫర్ లెటర్లు ఇచ్చి మోసం చేశాడని, ఆదోని ఎన్జీవో కాలనీకి చెందిన నాగరాజు ఫిర్యాదు చేశారు. మామిదలపాడు వద్ద ఫ్లాట్లు ఇప్పిస్తామని చెప్పి నరసింహులు డబ్బులు తీసుకొని మోసం చేశాడని కర్నూల్ సి.క్యాంప్‌కు చెందిన భరత్ ఫిర్యాదు చేశారు. బెంగళూరులోని బజ్వార్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని ఆన్‌లైన్‌లో పరిచయం చేసుకొని రూ.2,80,000 తీసుకొని మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కర్నూలు ప్రకాశ్ నగర్‌కు చెందిన మహిమ కుమార్ ఫిర్యాదు చేశారు. ఫేస్‌బుక్ వీడియోల ద్వారా రాచైల్డ్ ప్రొడక్షన్ కంపెనీలో ఇన్వెస్ట్‌మెంట్ చేస్తే వారం రోజుల్లో డబ్బులు డబుల్ అవుతాయని చెప్పి రూ.18,500 తీసుకొని మోసం చేశారని, ఇది ఫ్రాడ్ ఇన్వెస్ట్‌మెంట్‌గా గుర్తించి రికవరీ చేయాలని కర్నూలు మించిన్ బజార్‌కు చెందిన నాగార్జున ఫిర్యాదు చేశారు. వేదికకు వచ్చిన ప్రతి ఫిర్యాదుపై చట్టప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని డిఐజి, కర్నూలు జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ డిఎస్పీ జె. బాబు ప్రసాద్, సీఐలు శివశంకర్, శ్రీనివాస నాయక్, విజయలక్ష్మీ పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేసిన.. ప్రతి కార్యకర్తకు కమిటీలో స్థానం

**కర్నూలు విద్య, జనవరి 12, ప్రభాతవార్తః** పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న ప్రతికార్యకర్తకు కమిటీల్లో స్థానం కల్పిస్తామని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అన్నారు. సోమవారం సోమవారం కర్నూలు జిల్లా వైఎస్సార్ పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి అధ్యక్షతన బిర్లా గేట్ సమీపంలోని శ్రీలక్ష్మీ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. సమావేశానికి తాడేపల్లె కేంద్ర కార్యాలయం నుంచి చల్లా మధుసూధన్‌రెడ్డి, కర్నూలు జిల్లా పరిశీలకులు ఎమ్మెల్సీ కల్పలతరెడ్డి, గంగుల ప్రభాకర్‌రెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, మాజీ ఎంపీ బుట్టా రేణుక, మేయర్ బి వై రామయ్య , ఎమ్మెల్సీ మధుసూధన్, మాజీ ఎమ్మెల్యేలు సాయిప్రసాద్‌రెడ్డి, మణి గాంధీ, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చెరకులపాడు ప్రదీప్‌రెడ్డి, కోడుమూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం, నియోజకవర్గాల ఇంచార్జీలు ఆదిమూలపు సతీష్, రాజీవ్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ నాయకులు పత్తికొండ రామచంద్రారెడ్డి, నరసింహులు యాదవ్, తెర్నెకల్ సుందర్‌రెడ్డి, తదితర ముఖ్య నాయకులు పాల్గొని జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలంటే గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలపరచాల్సిన అవసరం ఉందని అందుకే గ్రామ కమిటీల నిర్మాణంపై దృష్టిసారించాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.




## క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకోండి

**: ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి**



**డోన్ రూరల్ జనవరి 12 ప్రభాతవార్త :** డోన్ నియోజకవర్గం లోని ప్రజలు క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు ఉంటే పరీక్షలు చేయించుకొని సద్వినియోగం చేసుకోవాలని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు సోమవారం డోన్ పట్టణంలోని క్లబ్ హౌస్ నందు బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్ వారిచే రెండు రోజులపాటు ఎమ్మెల్యే కోట్ల చొరవ తో క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల నుండి పరీక్షలు చేసి వ్యాధిగ్రస్తులుగా ఉంటే వారికి ఉచితంగా ఆపరేషన్ చేయడానికి డాక్టర్లు సిద్ధంగా ఉంటారని ఎమ్మెల్యే కోట్ల పేర్కొన్నారు నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు ఉచితంగా పరీక్షలు చేయించుకోవచ్చని సోమవారము మంగళవారము రెండు రోజులపాటు డాక్టర్లు అందుబాటులో ఉంటారని నియోజకవర్గ ప్రజల ఆరోగ్యమే నాకు ముఖ్యమని పేర్కొన్నారు కావున ప్రతి ఒక్కరు పరీక్షలు చేయించుకుని క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ అయితే వాటిని ఆపరేషన్ చేయించడానికి ఉచితంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోట్రికే హరి కిషన్ వలస రామకృష్ణ భూమ నాగన్న యాపదిన్నె శ్రీను టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీశైలం మల్లన్న హుండి ఆదాయం రూ.3.72 కోట్లు



**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి12, ప్రభాతవార్త :** శ్రీశైలం మల్లన్నక్షేత్రంలో హుండి లెక్కింపులు సోమవారంనాడు జరిగాయి. ఈక్రమంలోనే హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.3,72,50,251/- ల నగదు రాబడిగా లభించింది. కాగా ఈ హుండిల రాబడిని భక్తులు గత 21 రోజుల్లో సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండిలో 158గ్రాముల 200 మిల్లిగ్రాముల బంగారు, 11 కేజిల 460గ్రాముల వెండి లభించాయి. అదే విధంగా 1570-యుఎస్ఏ డాలర్లు, 180-యు.ఎ.ఇ దిర్హమ్స్, 1-కువైట్ దినార్, 5-సౌదీరియాల్స్, 17-సింగపూర్ డాలర్లు, 10-కెనాడా డాలర్లు, 65-ఇంగ్లాండు పౌండ్స్, 11-మలేషియా రింగిట్స్, 12510-ఓమన్ బైసా, 50-ఆస్ట్రేలియా డాలర్లు, 8-ఈరోస్, 5-ఐర్లాండ్, 1500-మయన్మార్, 10,000-ఫ్రాన్స్, 50-ఫిలిప్పీన్, 2000-వియత్నామ్ మొదలైన విదేశీ కరెన్సి కూడా ఈ హుండిల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ హుండిల లెక్కింపులో ఈఓ ఎం.శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి సభ్యులు భరద్వాజశర్మ, రమణ, డిఈఓ రమణమ్మ, పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం

**-ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ**

**ఆళ్లగడ్డ, జనవరి 12, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డలోని నిరుద్యోగ యువత కోసం వివిధ కంపెనీల ద్వారా జాబ్ మేళాలు నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ తెలిపారు. సోమవారం వివేకానంద జయంతిని పురస్కరించుకొని నేషనల్ యూత్ డే సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మీ ఫంక్షన్‌హాల్‌లో అస్క్ అఖీల కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్భంగా ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ విద్యార్థిని విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. అనంతరం యూత్ డే సందర్భంగా ఐదు కళాశాలలకు సంబంధించిన విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన



పోటీలు, ప్రసంగ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మంత్రి లోకేష్ పుట్టిన సందర్భంగా ఈనెల23న టాటా కంపెనీ వారితో మాట్లాడి జాబ్ మేళా నిర్వహిస్తామని ఇది కేవలం అమ్మాయిలకు మాత్రమే అన్నారు. అలాగే అబ్బాయిలకు కూడ మార్చి నెలలో జాబ్ మేళా ఉంటుందని తెలిపారు. అనంతరం ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో ఆమె పాల్గొని రక్తదానం చేశారు. విద్యార్థిని విద్యార్థులు కూడ స్వచ్ఛదంగా రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో కెవి సుబ్బారెడ్డి కళాశాల, అనంత కళాశాల, ఎర్రగుంట్ల కళాశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ అది అల్లూరి ఎరుకలస్వామి ఆరాధన మహోత్సవాలు



**ఆళ్లగడ్డ, జనవరి 12, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని దొర్నిపాడులో వెలిసిన శ్రీ అది అల్లూరి ఎరుకల స్వామి మహోత ్సవాలు సోమవారం కన్నులపండువగా జరిగాయి. దొర్నిపాడులోని శ్రీభవానీ సమేత సిద్దేశ్వరస్వామి ఆలయ సమీపంలోని ఎరుకల స్వామిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామి వారి ఆరాధన ఉత్స వాల్లో భాగంగా భక్తిపాటలు, జానపద గీతాలు, భజన, కోలాటం కార్యక్రమాలు భక్తులను విశేషంగా అకట్టుకున్నాయి. ఎరుకల స్వామిని భక్తితో సేవిస్తే గ్రహ పీడలు, అనారోగ్యసమస్యలు తొలగిపోతాయని సంతాన భాగ్యం కలుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. చేరివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కుల మతాలకు అతీతంగా ప్రజలందరి సహకారంతో ఇంత ఘనంగా నిర్వహించామని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

## శత వసంతాల బహిరంగ సభను జయప్రదం చేయండి

**కొత్తపల్లె, జనవరి 12, ప్రభాతవార్తః**



భారతదేశ పేద ప్రజల పోరాటాల సింహ స్వప్నం, శ్రమజీవులకు అండగా ఉన్న సిపిఐ వందేళ్ళ శతవసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా లక్షలాది మందితో జనవరి 18న ఖమ్మంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి వెంకటశివుడు పిలుపునిచ్చారు. సోమవారం కొత్తపల్లి మండల కేంద్రంలో శతాబ్ది ఉత్స వాల కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ జనవరి 18న ఖమ్మం నగరంలో సిపిఐ శతవసంతాల వేడుకలు ఘనంగా జరగనున్నాయని స్వాతంత్ర్యం సాధించిన తరువాత ఎన్నోత్యాగాలతో నిర్బంధాలతో ఎన్నో పోరాటాలు, ఎన్నెన్నో త్యాగాలు చేసిన సిపిఐ భూమి కోసం భుక్తి కోసం ప్రజల విముక్తి కోసం సామాజిక న్యాయం కోసం అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. రైతులు సకల రంగాల శ్రమజీవుల కోసం 18న జరుగు శతాబ్ది ఉత్స వాల ముగింపు ప్రదర్శన, బహిరంగ సభలలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు మోక్షేశ్వరుడు, భీమలింగం, బాలకృష్ణ, లింగమయ్య, అయ్యస్వామి, అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**నందికొట్కూరు, జనవరి 12, ప్రభాతవార్త:** పట్టణంలోని సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి స్వగృహంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, టిడిపి నాయకులు పల్లె రఘురామిరెడ్డి, కౌన్సిలర్ లాలుప్రసాద్ స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతు వివేకానంద దేశ యువతకు స్పూర్థిదాత, భారతీయ సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా చాటిన మహానీయుడని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు భానుప్రకాష్‌రెడ్డి, పాల్గొన్నారు.

## హొలిగేరి తలారి సుధాకర్ గుండెపోటుతో మృతి



**ఆస్పరి, జనవరి 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని హొలిగేరి గ్రామానికి చెందిన తలారి సుధాకర్ (45) సోమవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మండల తహసిల్దార్ రామేశ్వర్‌రెడ్డి మృతుని కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. తహసిల్దార్ ఆదేశాల మేరకు ఆర్.ఐ. రంగస్వామి, విఆర్వో మాబుషుబాన్, హొరిగే గ్రామానికి చేరుకొని తలారి సుధాకర్ పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళీలు అర్పించారు, అనంతరనం మట్టి ఖర్చుల నిమిత్తం ప్రభుత్వ పరంగా రూ.25 వేలు అలాగే విఆర ఏ ల సంఘం తరుపున రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుడికి భార్య ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. సర్పంచ్ తనయుడు నాయుడు, విఆర్ఏ సంఘం మండల నాయకులు మూకన్న, ఉశేని, వీరనరసింహులు, బాస్కర్, వెంకటేశ్వర్లు, మున్నయ్య, నాగరాజు, చిన్ని పాల్గొన్నారు.

## తుగ్గలి ఏపిఓ గా రామకృష్ణ భాధ్యతలు



**తుగ్గలి, జనవరి 12, ప్రభాతవార్త:** తుగ్గలి ఉపాధి హామీ పథకం అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా రామకృష్ణ సోమవారం భాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఏపిఓ హేమసుందర్ ఆస్పరికి డిప్యూటేషన్ పై వెళ్ళారు. అక్కడ పని చేస్తున్న రామకృష్ణ ఇక్కడికి బదిలిపై వచ్చారు. ఈ సంధర్భంగా ఏపిఓ మాట్లాడుతు అర్హులైన ప్రతి ఒక్కరికి జాబ్‌కార్డు మంజూరు చేస్తామన్నారు. వలసలు నివారించేందుకు జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులు కల్పిస్తామని, అందుకు సిబ్బంది సహకరించాలని తెలిపారు. నూతన ఏవోను టీఏ ప్రదీప్, టిఏలు, ఫీల్డ్ అసిస్టెంట్ సతీష్‌చౌదరి, అక్బర్‌బాష, టిడిపి నాయకులు బలరాముడు, రమేష్, కోటేశ్వర్‌గౌడ్, రామయ్య, రామకృష్ణ, ఏవో పూలమాలలు వేసి సన్మానించారు,.

## పైప్‌లైన్ కోసం తవ్విన రోడ్లను మళ్ళీ యథాస్థితికి తీసుకోస్తాం



**వెలుగోడు, జనవరి 12, ప్రభాతవార్త:** పట్టణంలో రూ.7.50 కోట్లతో జల్ జీవన్ నిధులతో జరుగగుతున్న పైప్‌లైన్ పనుల్లో తవ్విన రోడ్లను పైప్‌లైన్ పనులు పూర్తి అయిన వెంటనే యథాస్థితికి రోడ్లను తీసుకొని రావడం జరుగుతుందని ఆర్.ఢబ్ల్యూఎస్ ఏఈ జైపాల్‌రెడ్డి, గ్రామ పంచాయితీ ఈవో నరేంద్ర తెలిపారు. సోమవారం స్తానిక పంచాయితీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతు పైప్‌లైన్ నిర్మాణం కోసం చేపడుతున్న పనులతో ప్రజలు అపోహ పడవలసిన అవసరం లేదన్నారు. జమ్మినగర్, వాటర్ టా ్యంక్ నిర్మాణం పైప్‌లైన్ పనులు పూర్తి అయిన వెంటనే గతంలో ఏ విధంగా రోడ్లు ఉంటాయో అదే విధంగా చేసి ఇవ్వడం జరుగుతుందని, కావున ప్రజలు సహకరించాలని, అందరు సహకరిస్తే పనులు త్వరితగతిన పూర్తి అవుతాయని వారు తెలిపారు.

## గ్రామాల రోడ్లను బాగు చేయండి -ఎంపిపి



**ఆస్పరి, జనవరి 12, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళే రోడ్లను బాగు చేయాలని ఎం.పి.పి. సుంకర ఉమాదేవి అధికారులకు సూచించారు. సోమవారం మండల కేంద్రమైన ఆస్పరి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి సుంకర ఉమాదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపిటిసి నరసన్న మాట్లాడుతు తంగరడోన గ్రామంలో ఉండే ఉపకేంద్రంలో సిబ్బంది సక్రమంగా ఉండడంలేదని, అందుబాటులో ఉండి మందుల పంపిణి చేసి ప్రజలకు సేవలు చేయాలన్నారు. తొలకల్లు సర్పంచ్ ఆంజనేయ మాట్లాడుతు తమ గ్రామానికి వెళ్ళాలంటే చాల ఇబ్బందులు పడుతున్నామన్నారు. 15 రోజుల క్రితం గర్భిణ స్త్రీ 108 అంబులెన్స్ చికిత్స నిమిత్తం ఆస్పరికి వెళ్ళే సమయంలో రోడ్డు బాగు లేకపోవడంతో అంబులెన్స్‌లోనే కాన్పు జరిగిందన్నారు. అనంతరం విధ్యుత్ ఏఈ ఆంజనేయశాస్త్రి మాట్లాడుతు బిల్లేకల్లు గ్రామంలో సబ్‌స్టేషన్ ఏర్పాటుకు కోసం రూ.1.15 కోట్లతో ప్రతిపాదనలు పంపామన్నారు. కొన్ని గ్రామాలలో ట్రాన్స్‌ఫారాలను దుండగులు దొంగలించినట్లు తెలిపారు. దీని వలన రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అనంతరం వివిధ శాఖల అధికారులు మాట్లాడారు. పొదుపు సంఘాలలో ఉన్న మహిళలు ఋణాలు అభివృద్ధి చెందాలన్నారు. ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ బిల్లేకల్లు వెంకటేశ్వర్లును శాలువ కప్పి పూలమాలలతో సన్మానించారు. ఎంపిడివో గీతావాణి, తహాసిల్దార్ రామేశ్వర్‌రెడ్డి, ఎంఈవో రాజేంద్రప్రసాద్, పిఆర్ఏ ఈ.వెంకటేశ్వర్లు, ఆర్‌ఢబ్ల్యూఎస్ ఏఈ హానుమంతు, ఏపిఎం జనార్దన, ఏవో నరేంద్రకుమార్, డిప్యూటి ఎంపిడివో విజయభాను, డిప్యూటి తహాసిల్దార్ భీమేష్, సిహెచ్ఓ నాగరాజు, ఎంపిటిసిలు మౌనిక, ప్రభావతమ్మ, రహింతుల్లా, సర్పంచులు పెద్దిరెడ్డి, తోవాయ జాక్షప్ప, శంకరమ్మ, లక్ష్మి, పంచాయితీ కార్యదర్శిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కురుకుంద డీలర్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు



**ఆలూరు, జనవరి 12, ప్రభాతవార్త:** ఆలూరు మండల పరిధిలోని కురుకుంద గ్రామంలోని రేషన్ డీలరు ప్రజలకు సరిగా రేషన్ పంపిణి చేయడంలేదని నిరసిస్తూ స్తానికులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. సోమవారం కురుకుంద గ్రామస్తులు ఆలూరు తహాసిల్దార్‌ను కలిసి కలెక్టర్‌కు రాసుకున్న వినతిపత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతు గ్రామానికి సంభంధించిన డీలరు స్తానికంగా ఉండడం లేదని ఆదోనిలో నివాసం ఉంటు ఎప్పుడు వస్తాడో తెలియదని, దీంతో కూలీ పనులకు వెళ్ళేవారి పరిస్థితి చాల ఇబ్బందికరంగా ఉందన్నారు. ప్రతి కార్డుకు రేషన్ తగ్గించి తూకంలో మోసం చేస్తున్నాడని, తూకం లోపలి పెట్టి వేస్తున్నాడని, ప్రశ్నిస్తే ఎవరికైన ఫిర్యాదు చేసుకోండని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 10 నెలలుగా డీలరు ఇలాగే చేస్తున్నాడని కావున వెంటనే అతనిపై చర్య తీసుకొని గ్రామస్తులకు సక్రమంగా రేషన్ అందేలా చూడాలని వారు కోరారు.

## అధికారుల అండతో యథేచ్ఛగా తరలి పోతున్న చెట్లు



**పత్తికొండ, జనవరి 12, ప్రభాతవార్త:** అటవిశాఖ అధికారుల అండదండలతో పచ్చని చెట్లను నరికి కొంత మంది యథేచ్ఛగా ట్రాక్టర్ల, లారీలలో తరలిస్తున్నారు. నియోజకవర్గ పరిదిలో అడవిలోని చెట్లను నరికి కలప డిపోలకు తరలిస్తున్న పర్యక్షించాల్సి న అధికారులే వారికి సహాకరిస్తుండడంతో కలప వ్యాపారుల సంపాధన మూడుపు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్నది. అటవిశాఖ అధికారులకు మామూళ్ళు ఇస్తే ఎచెట్టు నైన నరికి అమ్ముకోవచ్చుననే విమర్శలు వినిపిస్తున్నాయి. కావున ఇప్పటికైన అటవిశాఖ జిల్లా ఉన్నతాధికారులు స్పంధించి అటవిశాఖ సంపదను కాపాడాలని పలువురు కోరారు.

## రైతులకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**తుగ్గలి, జనవరి 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రతి రైతును ఆదుకొని వారికి అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పార్టీ కార్యనిర్వాహక రాష్ట్ర కార్యదర్శి మరియు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర అన్నారు. సోమవారం మండలకేంద్రమైన తుగ్గలి లోని వ్యవసాయ విస్తీర్ణ కార్యాలయంలో పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ ఆదేశాల మేరకు ఏవో సురేష్‌బాబు సమక్షంలో టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కంది పంటకొనుగోలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. తుగ్గలి నాగేంద్ర మాట్లాడుతు రైతులు పండించిన కందులకు ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.8 వేలు మద్దతు ధరతో పాటు ఎకరాకు 5 క్వింటాళ్ళను కొనుగోలు చేయాలని ప్రకటించిందని ఆయన తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించడమే ఉద్దేశంగా కంది పంట కొనుగోలు కార్యక్రమాన్ని నిర్వహించిందన్నారు. రైతులు మధ్యవర్తుల చేతిలో నష్టపోకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలో తమ ఉత్పత్తులను విక్రయించుకోవాలని సూచించారు. గిరిజన సలహాదారుడు వెంకటపతి, రాష్ట్ర నాయకులు తిమ్మయ్య చౌదరి, రైతు సంఘం నాయకుడు మనోహార్ చౌదరి, మాజీ సర్పంచ్ వెంకటస్వామి. మాజీ ఎంపిపి చంద్రన్న, ఉపాధ్యాక్షుడు వెంకట్రాముడు చౌదరి, మహిళా మండలి అధ్యక్షురాలు ఈరమ్మ, బీసీసెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ, సొసైటి చైర్మన్ అప్పవేణు, ఎద్దులదొడ్డి శ్రీనువాస్‌గౌడ్, బిజెపి మండల అధ్యక్షుడు లక్ష్మణ్, మైరాముడు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడ్జెట్ రాకముందే సిగరెట్లు, గుట్కాలు కృత్రిమ కొరత

**– హోల్‌సెల్ యజమాన్యుల తీరుకు చిరువ్యాపారుల అవస్థలు – వినియోగదారులపై అప్పుడే భాదుడు ప్రారంభం – గిడ్డంగులలో లక్షల విలువచేసే సిగరెట్లు, గుట్కాలు**

**ఆలూరు, జనవరి 12, ప్రభాతవార్త:** వచ్చే కేంద్ర బడ్జెట్‌లో పోగాకు ఉత్పత్తులపై ధరలు పెరిగే అవకాశం ఉందని ప్రచారం జరగడంతో ఆలూరులో అప్పుడే సిగరెట్, గుట్కాలు అమ్మే హోల్‌సెల్ దుకాణాల నిర్వాహాకులు కృత్రిమ కొరత సృష్టించడంతో చిరువ్యాపారస్తులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. హోల్‌సేల్ యజమానులు, ఎజెన్సీ వారు కుమ్ముక్కై ఇష్టం వచ్చినట్లుగా సిగరెట్లు, గుట్కాలు రేట్లను పెంచడంతో ఆ భారం వినియోగదారులపై పడడంతో చిరువ్యాపారుల మధ్య వినియోగదారుల మధ్య ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయి. అధిక ధరలకు విక్రయించడంపై వినియోగదారులు వేస్తున్న ప్రశ్నలకు చిరువ్యాపారులు సమాధానం చెప్పలేక తలలు పట్టుకుంటున్నారు. ఇంకా కేంద్ర రాష్ట్రాల బడ్జెట్ ప్రవేశ పెట్టడానికి సమయం ఉన్న అప్పుడే హోల్‌సేల్ దుకాణాదారులు గిడ్డంగులలో స్టాక్‌ను నింపి కృత్రిమ కొరత సృష్టించిన పర్యవేక్షణ అధికారులు వ్యాపారులతో అధికారులు చేతులు కలిపి మామూళ్ళ మత్తులో తూగుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికార పార్టీ నాయకుల అండదండలతో నాయకుల అండదండలు ఫుల్‌గా ఉండడం వలన పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆలూరు కర్ణాటక రాష్ట్ర బార్డర్ కావడంతో రాత్రికి రాత్రికే లక్షల రూపాయలు విలువచేసే స్టాక్ ఆలూరు గోడౌన్లలో చేరిపోతున్నాయి. బడ్జెట్‌పై ఎలాంటి సమాచారం లేనప్పటికి హోల్‌సెల్ నిర్వాహాకులు మరియు ఏజెన్సీ వారు కలిసి ఏకంగా 20 శాతం అధికంగా సిగరెట్ల ధరలను పెంచడంపై చిరువ్యాపారులతో పాటు ధూమపాన ప్రియులు ఆంధోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పంధించి లక్షల రూపాయల విలువ చేసే సిగరెట్లు, గుట్కాలను నిల్వ చేసిన గైడౌన్లపై దాడులు చేసి సీజ్ చేస్తారా లేదా అనే అంశంపై పట్టణంలో తీవ్రంగా చర్చించుకుంటున్నారు.

## నేడే సిపిఐ ప్రచార జీపు జాత ముగింపు సభ



**నంద్యాల హాస్పటల్, జనవరి 12, ప్రభాతవార్త:** సిపిఐ శతజయంతి ఉత్స వాలలో బాగంగా నంద్యాల జిల్లా వ్యాప్తంగా గత నెల 11 నుండి ఈ నెల 13 వరకు చేపట్టిన జీపు జాత ముగింపు సభ ఈ నెల 13న నంద్యాల పట్టణంలో గాంధీచౌక్ సెంటర్ నందు జరిగే ముగింపు సభను సిపిఐ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్ పిలుపు నిచ్చారు. సోమవారం స్తానిక పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతు దేశ వ్యాప్తంగా కమ్యూనిస్టుల పోరాటం అజరామరమైనదని, కార్మికుల, కర్షకుల, పేద ప్రజల, సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహించి ఎన్నో విజయాలు సాధించినటువంటి సిపిఐ కి భారత గడ్డపైన 100 ఏళ్ళు పూర్తి అయిన సంధర్భంగా దేశ వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా నగరంలో లక్షలాది మందితో ఈ నెల 18న ముగింపు భహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. నాయకులు శ్రీనువాసులు, లక్ష్మిదేవి, సుశీలమ్మ, ధనుంజయ్, హారినాథ్, రాంమోహాన్ పాల్గొన్నారు.

## పండుగలో అసాంఘిక కార్యకలాపాల జోలికి వెళ్ళవద్దు



**తుగ్గలి, జనవరి 12, ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగను పురస్కారించుకొని తుగ్గలి పోలీసు స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేదిలేదని తుగ్గలి ఎస్సై నరేష్ హెచ్చరించారు. ఈ సంధర్భంగా ఎస్సై మాట్లాడుతు పండుగను అంతా ఆనందోత్స హాల నడుమ జరుపుకోవాలన్నారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో సాంప్రదాయ క్రీడలు మాత్రమే ఆడాలని, జూదం, కోడి పందాలు, గుండాట, వంటి వాటి జోలికి వెళ్ళి ధనాన్ని పోగొట్టుకోవద్దని సూచించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలైన కోడిపందాలు, పేకాట, గుండాట వంటిని ప్రోత్సా హించిన, నిర్వహించేవారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. మండలంలో ఎక్కడా ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు ఎక్కడైన జరిగితే 100 గాని లేదా 112 కు గాని, స్తానిక పోలీసులకు గాని సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే పండుగలకు ఊళ్ళకు వెళ్ళేవారు తగిన జాగ్రత్తలు పాటించాలని, విలువైన సామగ్రితో ప్రయాణాలు చేసేవారు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై తెలిపారు.

## హార్టికల్చర్, అగ్రికల్చర్ అధికారులను సస్పెండ్ చేయాలి



**పత్తికొండ, జనవరి 12, ప్రభాతవార్త:** రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న హార్టికల్చర్ మరియు అగ్రికల్చర్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని బిజెపి నాయకులు సిసిరంగన్న, రామాంజనేయులు డిమాండ్ చేశారు. నియోజకవర్గం పరిధిలోని మద్దికేర, పత్తికొండ, తుగ్గలి పని చేస్తున్న అగ్రికల్చర్, హార్టికల్చర్ అధికారులు విధులను సక్రమంగా నిర్వహమించడంలేదన్నారు, ఉల్లి పంటలు తో పాటు వివిధ పంటలు ఈక్రాప్ నమోదు చేయడంలో వారు పూఇర్తగా విఫలమయ్యారని దీంతో రైతులు ఉల్లిపంట నష్టపరిహారం పొందలేక పోయారని, కొంతత మంది పైసలు తీసుకొని ఈక్రాప్ చేశారని నిజమైన వారిని మోసం చేశారన్నారు. అధికారులు ఫీల్డ్‌కు వెళ్ళకుండా ఆఫీసులకే పరిమితమై ఈక్రాప్ చేయకుండా రైతులను తీవ్రంగా నష్టపరిచారని వారిపై వెంటనే తగిన చరయలు తీసుకొని సస్పెండ్ చేయాలని వారు కోరారు.

## స్వామి వివేకానందను యువత స్పూర్తిగా తీసుకోవాలి

**– జనసేన ఉమ్మడి కర్నూలు జిల్లా కో ఆర్డినేటర్ చింతా సురేష్ బాబు**



**కర్నూలు విద్య, జనవరి 12, ప్రభాతవార్తః** స్వామి వివేకానందుడి మాటలు తారకమంత్రంగా భావించి స్వశక్తితో ఎదిగే ప్రయత్నం చేస్తే యువత దేశానికి విలువైన సంపదగా నిలుస్తారని జనసేన ఉమ్మడి కర్నూలు జిల్లా కో ఆర్డినేటర్ చింతా సురేష్ బాబు అన్నారు. సోమవారం స్వామి వివేకానందుని 163వ జయంతిని పురస్కరించుకొని కర్నూలు రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు నందు జనసేన సైనికులు రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కర్నూలు నగర రాజ్‌విహార్ కూడలిలో గల స్వామి వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈసందర ్భంగా చింతా సురేష్‌బాబు మాట్లాడుతూ వివేకానందుడు చిన్న వయసులో పాశ్చాత్యాదేశాలలో స్ఫూర్తిదాయక ఉపన్యాసాలు చేశారన్నారు. ఆయన ప్రసంగానికి మంత్రముగ్దులైన విదేశీయులు వివేకానందలాంటి వారు భారతదేశంలో ఉన్నారా అని అశ్చర్యపోయేవారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ తోళ్ళ మంజునాథ్, జనసేన పార్టీ జిల్లా ఐటీ వింగ్ కో ఆర్డినేటర్ లక్ష్మీకాంత్‌రెడ్డి, కొండల్ సుధాకర్, షబ్బీర్, నాగరాజు, రవి, రాజగోపాల్ పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్త సత్యమయ్య మృతి

**: ఆర్థికసాయం అందించిన మాజీ సర్పంచ్ రామసుబ ్బమ్మ**



**పాములపాడు, జనవరి 12, ప్రభాతవార్తః** వేంపెంట గ్రామంలో టీడీపీ కార్యకర్త పట్నం సత్యమయ్య అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ టేకూరు రామసుబ ్బమ్మ నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తక్షణ సహాయంగా రూ.5 వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో డీసీ సంఘం వైస్ చైర్మన్ అల్‌ఫ్రెడ్ సత్యరాజు, శివకుమార్, రాజేష్, ప్రసాద్, రత్నాకర్, కొప్పుల సుధాకర్, సురేష్, యేసేపు, నాగన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాచేసిన పొలాన్ని ఇప్పించండి



**చాగలమర్రి, జనవరి 12, ప్రభాతవార్తః** కబ్జాచేసిన పొలాన్ని తమకు ఇప్పించాలని గొట్లూరు గ్రామానికి చెందిన కమతం నాగేష్ తహశీల్దార్ విజయ్‌కుమార్ వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రమైన చాగలమర్రిలో ప్రజా సమస్యల పరిష్కారవేదికలో తహశీల్దార్ విజయ్‌కుమార్ 115/2ఏ సర్వేనంబరులోని 25 సెంట్ల పొలాన్ని గ్రామానికి చెందిన వ్యక్తి కబ్జాచేశారని తమ పొలం తమకు ఇప్పించి ఆదుకోవాలని కోరారు. ఈసందర్భంగా నాగేష్ మాట్లాడుతూ దళితులమైన మా భూములను కబా ్జచేసి యదేచ్ఛగా అనుభవిస్తున్నారని రెవిన్యూవారు విచారించి నిగ్గుతేల్చాని కోరారు. గ్రామాల్లో పొలాలకు రీసర్వే జరుగుతున్నందున గ్రామాలోని పొలాలకు వెళ్లె రస్తాలను చూపించాలన్నారు. అధికారులు రీసర్వే నిష్పక్షపాతంగా, పారదర్శకంగా చేయాలని దళితులకు ఉన్న పొలాలకు రస్తాలేదని వాటిని పెత్తందార్లు స్వాధీనం చేసుకొని అనుభవిస్తున్నారన్నారు. దళితవాడలో పలు గ్రామాల్లో శ్మశాన వాటికలు లేనందున శ్మాశాన వాటికలను చూపించాలని కోరారు.

## ఖమ్మంలో జరిగే సిపిఐ శతవ సంతాల బహిరంగ సభను విజయవంతం చేయాలి-సీపీఐ



**పాములపాడు, జనవరి 12, ప్రభాతవార్తః** ఈనెల 18వ తేదిన ఖమ్మంలో జరిగే సిపిఐ శతవసంతాల బహిరంగ సభను విజయ వంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, బాబా ఫకృద్దీన్, కార్యవర్గ సభ్యులు రమేష్‌బాబు ప్రజలను కోరారు. సిపిఐ పార్టీ శత వసంతాల సందర్భంగా బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ జీపుజాత నిర్వహించారు. ఈజీపు జాత పాములపాడుకు చేరుకున్న సందర్భంగా జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ వంద సంవత ్సరాలు పూర్తిచేసుకుందని నేడు కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలపై కమ్యూనిస్టులు ఏకం కావాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఎంతో మంది త్యాగాలు చేసి స్వాతంత్ర్యం తెచ్చారని నేటి ప్రభుత్వాలు కార్మికుల చట్టాలను అణగదొక్కెప్రయత్నాలు చేస్తున్నాయని ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు కమ్యూనిస్టులంతా ఏకమై కార్మిక చట్టాలను పరిరక్షించుకోవాల్సి న అవసరం ఉందన్నారు.

## శ్మశాన వాటికకు స్థలాన్ని చూపించండి



**చాగలమర్రి, జనవరి 12, ప్రభాతవార్తః** చాగలమర్రి పట్టణంలోని జంగమ వీరశైవులకు శ్మశాన వాటికలకు స ్థలాన్ని కేటాయించాలని వీరశైవ సంఘం నాయకులు సోమవారం తహశీల్దార్ విజయ్‌కుమార్ వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చాగలమర్రి పట్టణంలో సుమారు 70 వీరశైవ, లింగాయత్ కుటుంబాలున్నాయని ఏవరైనా మరణిస్తే అంత్య క్రియలు చేయడానికి చాల అవస్థలుపడుతున్నామన్నారు. ప్రభుత్వ అధికారులు స ్పందించి తమకు స శ్మశాన స్థలాన్ని కేటాయించాలని కోరారు. వీరశైవ లింగాయత్ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, శివ నాగేంద్ర ప్రసాద్, అమరేష్, రమేష్, విశ్వనాథ్, మల్లి, సంపత్, వినయ్ పాల్గొన్నారు.

## సూపర్-8 క్రికెట్ పోటీలు



**చాగలమర్రి, జనవరి 12, ప్రభాతవార్తః** స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలోసంక్రాంతిని పురస్కరించుకొని సూపర్-8 క్రికెట్ పోటీలు సోమవారం ప్రారంభ మయ్యాయి. ఈపోటీలను ప్రథమ, ద్వితీయ బహు మతుల దాతలు ముల్లా షాకిర్, ఎంవి ఎలక్ట్రానిక్ షాపు యజమానులు వశీం, అక్రమ్‌లు ప్రారంభించారు. నిర్వాహకులు ఖలీద్, అల్తాఫ్‌లు మాట్లాడుతూ మండలంలోని 36 జట్లు ఈక్రికెట్ పోటీల్లో పాల్గొంటాయన్నారు. పోటీల్లో పాల్గొన్న వారికి మొదటి బహుమతి రూ.10 వేలు, ద్వితీయ బహుమతి జిలాన్ రూ.7 వేలు, తృతీయ బహుమతి పెయింటర్ సద్దాంలు అందజేస్తారని వారు తెలిపారు. అషిఫ్, ఫరూక్, మహబూబ్ బాష, షాహిద్, మన్సూర్ పాల్గొన్నారు.

## పేద ప్రజలకు ఇంటి స్థలాలు కేటాయించాలి



**మంత్రాలయం, జనవరి 12, ప్రభాతవార్త;** మంత్రాలయం మండలంలోని పేద ప్రజలకు ఇంటి స్థలాలు కేటాయించాలని సీపీఎం పార్టీ మంత్రాలయం మండల కార్యదర్శి హెచ్.జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన స్థానిక తహసీల్దార్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నప్పటికీ కూడా పేద ప్రజల సొంతింటి కల మాత్రం నెరవేరడం లేదన్నారు. మంత్రాలయం మండలంలో చాలామంది పేద ప్రజలకు ఇంటి స్థలాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం చెప్పిన విధంగా ప్రతి కుటుంబానికి మూడు సెంట్ల స్థలం, ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలో అర్హులైన పేదలను గుర్తించి ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇంటి స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన ఇనతి పత్రాన్ని తహసీల్దార్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సుందర్‌రాజు, ఎం.వీరేష్, డి.ప్రసాద్, ఎం.బాబుజీ పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయానికి 25000 విరాళం



**బనగానపల్లె, జనవరి 12, ప్రభాతవార్త :** మండలంలోని నందవరం గ్రామంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయానికి తెలంగాణ, గద్వాల్ జిల్లా వాస్తవ్యులు బి జె అనంతరాము ధర్మపత్ని ప్రమీళ వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు 25,000 వేల రూపాయల చందాను ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి , దెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి ల సమక్షం లో ఆలయ అర్చక వేదపండితులకు అందచేశారు. దాతలకు ఆలయ మర్యాదలతో సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# వీఆర్వో హనుమన్నను సస్పెండ్ చేయాలి



**ప్యాపిలి, జనవరి 12, ప్రభాతవార్త :** ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ వ్యవస్థలో పనిచేస్తూ ప్రభుత్వ భూములనే సొంతానికి ఉపయోగించుకునే విధంగా ప్రభుత్వ భూమిని స్వాహా చేసిన కొమ్మమర్రి గ్రామ రెవెన్యూ పరిధి విఆర్ఓ బోయ హనుమన్నను సస్పెండ్ చేయాలని సిపిఎం నాయకులు ఎస్ఏ.రహీమాన్, నక్కి శ్రీకాంత్, షేమిమ్ బేగంలు డిమాండ్ చేశారు. విఆర్వో హనుమన్న భూ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి రెవెన్యూ వ్యవస్థకే మచ్చ తెచ్చిన విఆర్ఓ ను తక్షణమే విదుల నుంచి తొలగించాలని కోరుతూ సోమవారం ఆర్డిఓ కార్యాలయంలో పరిష్కార వేదికలో ఆర్డిఓ నరసింహులుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్యాపిలి మండల పరిధిలోని మెట్టుపల్లి గ్రామ రెవెన్యూ పరిధి లోని 2651 సర్వే నెంబర్లు ప్రభుత్వానికి చెందిన 14.81 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని పేర్కొన్నారు. అందులో కొంత భూమిని ఆనాటి కాలంలో పేద ప్రజలకు పంపిణీ చేశారని తెలిపారు. మిగిలిన ప్రభుత్వ భూమిపై గ్రామ రెవెన్యూ అధికారి అయిన వీఆర్వో బోయ హనుమన్న కన్నేసి వారి రెవెన్యూ పరిధిలోని కొంతమంది అధికారులను ముడుపులతో లోపర్చుకొని వీఆర్వో బోయ హనుమన్న భార్య బోయ చిన్న ఎల్లమ్మ పేరు ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని విమర్శించారు. పట్టా తయారు చేసుకుని రెవెన్యూ ఆన్లైన్ రికార్డు సృష్టించి ఖాతా నెంబర్ 1735 చేసి పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయించుకుని "కంచె సేను మేసే" అన్న చందంగా ప్రభుత్వ భూమిని స్వాహా చేశారని ఆరోపించారు. అంతేకాక ఇదే అదునుగా పాస్ పుస్తకాలను తాకట్టులో పెట్టి బ్యాంకు ద్వారా కూడ లక్షల రూపాయలు తీసుకొని మరోపక్క బ్యాంకు అధికారులను మోసం చేశారని విమర్శించారు. విఆర్ఓల చేతివాటం వల్ల రెవెన్యూ వ్యవస్థకే చెడ్డ పేరు వస్తుందని, వీఆర్వో బోయ హనుమంతు భార్య బోయ చిన్న ఎల్లమ్మ పేరును తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని, ప్రభుత్వ భూములను స్వాహా చేసిన వీఆర్వో బోయ హనుమన్నను విధుల నుంచి తొలగించి ప్రభుత్వ భూములను రక్షించాలని కోరారు. విఆర్వో హనుమన్నపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మద్ది లక్ష్మీదేవి తదితరులుపాల్గొన్నారు..

## నిధులను స్వాహా చేసిన ప్రభుత్వ డాక్టర్లు : సిపిఐ



**ఆదోని విద్య, జనవరి 12, ప్రభాతవార్త :** ఆదోని డివిజన్ పరిధిలోని మండల కేంద్రమైన కోసిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్లు ఎన్టీఆర్ ఆరోగ్య సేవలు క్రింద మంజూరైన దాదాపు 50 లక్షల రూపాయలను దుర్వినియోగం చేసినట్లు జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు ఎస్ సుదర్శన్ తెలిపారు మండల పరిధిలోని దాదాపు 30 గ్రామాలు ప్రజలు ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా వైద్య సేవలను పొందుతున్నారని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరమ్మతులకు ప్రభుత్వం 50 లక్షల నిధులను కేటాయించిందని పేద ప్రజల ఆరోగ్య సమస్యల కు చికిత్స చేసి మెరుగైన వైద్య సేవలను అందించా దానికి సౌకర్యాలు కల్పించాల్సిన డాక్టర్ మనోజ్ కుమార్ డాక్టర్ రంజిత్ డాక్టర్ రాజ్ కిరీటి ఈ నిధులను దుర్వినియోగపరచినట్లు ఆయన ఆరోపించారు ఈ విషయమై సోమవారం ఆదోని సబ్ కలెక్టర్కు వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు పాల్గొన్న ఆదోని మండల కార్యదర్శి కల్లుబావిరాజు కోసిగి మండలం కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ దుర్వినియోగమైన నిధులను వారి నుండి రాబట్టి డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి అభివృద్ధికి తోడ్పడి పేద ప్రజల కు వైద్యము అందించాల్సిన డాక్టర్లే అవినీతికి పాల్ప డం దురదృష్టకరమని దీనిపై జిల్లా కలెక్టర్ జిల్లా వైద్యాధికారులు వెంటనే విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారు తెలిపారు. రైతు సంఘం నాయకులు తాయన్న పాల్గొన్నారు.

## యు.పి.హెచ్.సి లో నోడల్ అధికారి ఆకస్మిక తనిఖీ



**కర్నూలు హాస్పిటల్, జనవరి 12, ప్రభాతవార్త :** కర్నూలు నగరంలోని జొహరాపురం-2 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 12వ తేదీన నిర్వహిస్తున్న సంచార చికిత్స కార్యక్రమాన్ని నోడల్ అధికారి డాక్టర్ రఘు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మందులు, వ్యాక్సిన్లు, ల్యాబ్ రిజిస్టర్లు తదితర రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి నిర్వహణ, పరిశుభ్రత, మందుల లభ్యత, సిబ్బంది కొరత, ఓపీ వివరాలు, రక్త పరీక్షలు, సిబ్బంది పనితీరు వంటి అంశాలపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగుల పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా, స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు అవసరమైన మందులు ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి ఈహెచ్ఆర్ నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ మాధవి, స్టాఫ్ నర్స్ బసవన్న, కల్పన (టీబీ), సూపర్వైజర్ వరలక్ష్మి (టీబీ), హెచ్‌వీ మరియు ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

## 15న ప్రాతకోటలో అంతరాష్ట్రస్థాయి న్యూక్యాటగిరి వృషభరాజముల బల ప్రదర్శన పోటీలు



**పగిడ్యాల, జనవరి 12, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం పడమర ప్రాతకోటలో వెలసిన శ్రీఅన్నపూర్ణ కాశీవిశ్వేశ్వర, నందీశ్వరస్వామివారల తిరుణాల సందర్భంగా 15వతేదీ గురువారం ఉదయం 9గంటలకు అంతరాష్ట్రస్థాయి న్యూక్యాటగిరి వృషభరాజముల బలప్రదర్శన పోటీలు నిర్వహించడం జరుగుతుందనీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ ఈపోటీల పాల్గొన దలచిన వృషభరాజముల యజమానులు ముందుగా రూ. 700లు ప్రవేశరుసుము చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలనీ తెలిపారు. **మొదటి బహుమతి దాత :** నంద్యాల ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి రూ.50000లు, **రెండవ బహుమతి దాత :** టిడిపి రాష్ట్రకార్యనిర్వహకార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, నందికొట్కూరు అశోకరత్నం గ్యాస్ ఏజెన్సీ యజమాని చెరుకు అశోకరత్నం, రూ.30,000 **మూడవ బహుమతి దాత :** నందికొట్కూరు పంచముఖ ట్రేడర్ మాకం రమేష్ రూ. 20,000లు, **నాల్గవ బహుమతి దాత :** మనగ్రోమోర్ సెంటర్ నందకొట్కూరు రూ.10,000లు, **ఐదవ బహుమతి దాత :** కర్నూలు వెంకటరమణ ఏజెన్సీస్ రూ. 6,000లు 6వ **బహుమతి దాత :** మొల్ల రహంతుల్లా ప్రాతకోట రూ. 5000లు నగదు బహుమతి అందజేయడం జరుగుతుందనీ నిర్వాహకులు తెలిపారు.

**16న అంతరాష్ట్రస్థాయి 6పళ్ళ వృషభరాజముల బల ప్రదర్శన పోటీలు :**

నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం పడమర ప్రాతకోటలో వెలసిన శ్రీఅన్నపూర్ణ కాశీశ్వర, నందీశ్వర స్వామివారల తిరుణాల సందర్భంగా 16వతేదీ శుక్రవారం ఉదయం 9గంటలకు అంతరాష్ట్రస్థాయి 6పళ్ళ వృషభరాజముల బల ప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈపోటీలలో పాల్గొన దలచిన వృషభరాజముల యజమానులు ముందుగా రూ.600లు ప్రవేశరుసుము చెల్లించి తమపేర్లను నమోదు చేసుకోవాలనీ తెలిపారు. **మొదటి బహుమతి దాత :** నంద్యాల పార్లమెంటు టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, ఎంఎల్ఏ గిత్త జయసూర్య రూ.50000లు, **రెండవ బహుమతి దాత :** ప్రోగ్రిన్ బయోటెక్ గజ్జల భాస్కరెడ్డి రూ. 40000లు, **మూడవ బహుమతి దాత :** హైదారాబాద్ షణ్ముక ఆగ్రీటెక్ లిమిటెడ్ రూ.30000లు , **నాల్గవ బహుమతి దాత :** కాశీవిశ్వనాథరెడ్డి, కురువ చంద్రేష్ రూ. 20000లు, ఐదవ బహుమతి దాత : నందికొట్కూరు మాజీ మార్కెట్ యార్డు చైర్మెన్ గుండం రమణారెడ్డి రూ. 10000లు, **6వబహుమతి దాత :** యర్రం వెంకటరెడ్డి రూ. 6,000లు, **7వ బహుమతి దాత :** ప్రాతకోట ముబారక్ ట్రేడర్స్ రూ. 5000లు, **8వబహుమతి దాత :** ఆరోగ్యమిత్ర మిద్దె శ్రీనివాసులు రూ. 4000లు నగదు బహుమతులు అందజేయడం జరుగుతుందనీ నిర్వాహకులు తెలిపారు.

## అంగళ్ల వేలం ద్వారా రూ.3.66 లక్షలు ఆదాయం



**గడివేముల, జనవరి 12, ప్రభాతవార్త;** మండలంలో దక్షిణ కాశీగా పేరు పొందిన శ్రీ దుర్గా భోగేశ్వర ఆలయంలో శివరాత్రి సందర్భంగా తాత్కాలిక అంగళ్ల నిర్వహణకు సోమవారంనాడు ఆలయ పర్యవేక్షణ అధికారి వి.గోపి, ఆలయ ఈవో చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మన్ కంది శ్రీనివాసులు ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించారు. ఈ వేలం పాటలో రూ.3,66,000 ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. సప్లయర్ షాపులకు సంబంధించి రూ.2,89,000, చెరుకుల అంగడికి సంబంధించి రూ.29,500, కలింగర పండ్లు అమ్మడానికి రూ.16 వేలు, ఐస్ క్రీమ్, కూల్‌డ్రింక్స్ అంగళ్లకుగానూ రూ.31,500 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఆలయ పర్యవేక్షణ అధికారి వి.గోపి, ఆలయ ఈవో చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ కంది శ్రీనివాసులు, ఆలయ అర్చకులు శ్యాంసుందర్‌శర్మ, ధర్మకర్తలు శంకర్ రెడ్డి, శైలజ, లక్ష్మీదేవి, అశోక్, ఆలయ సిబ్బంది, పాటదారులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రతతో పాటు ప్రజలతో ఫ్రెండ్లీని పాటించండి



**కోవెలకుంట్ల, జనవరి 21, ప్రభాతవార్త :**పోలీసు స్టేషన్,సర్కిల్ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచ డముతో పాటుప్రజలతో ఫ్రెండ్లీ నేచరును పాటించాలని అళ్లగడ్డ డియస్‌పి ప్రమోద్ చెప్పారు. సోమవారము ఉదయం కోవెలకుంట్ల సర్కిల్ పరిదిలోని సంజామల పోలీసు స్టేషన్‌ను డియస్‌పి ప్రమోద్ తనికీ చేశారు. అక్కడి యస్ఐ రమణయ్య నేతృత్వంలో సిఐ హనుమంత్ నాయక్‌తో కలిసి డియస్‌పి ప్రమోద్ గౌరవ వందనము స్వీకరించారు. అనంతరము అక్కడున్న పరిసరాలను, స్టేషన్‌లోని రికార్డులను డియస్‌పి తనికీ చేసి మంచి కితాబు ఇచ్చారు. సాయంత్రము 4.30నిమిషాలను కోవెలకుంట్ల సర్కిల్ కార్యాలయం ను డియస్‌పి ప్రమోద్ తనికీ చేశారు. అక్కడ పరిసరాలరు చూసి ఇది సర్కిల్ స్టేషన్ అంటే అన్నారు. ఇటీవల పున: నిర్మానము చేపట్టిన సిఐ కార్యాలయంను చూసి కితాబు ఇచ్చారు. అక్కడున్న పూల మొక్కలు, పరిసరాలు చూసి సిఐ భుజము తట్టారు. రికార్డులను కూడా చెక్ చేశారు. అయన మాట్లాడుతూ



స్టేషన్‌లోకి వచ్చిన వెంటనే ఒక రకమైన అహ్లాదకర వాతావరణము కనిపించేలా ఉండాలని చెప్పారు. ముఖ్యంగా నేరాల అదుపులో రాజీ లేకుండా కఠినంగా వ్యవహరించి శాంతిభద్రతలను పరిరక్షిస్తునే ప్రజలతో ఫ్రెండ్లీ నేచరు పాటించాలని సూచించారు. యస్ఐలు రమణయ్య, మల్లికార్జునరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి



**మంత్రాలయం, జనవరి 12, ప్రభాతవార్త;** ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు, యువకులు వారికి ఆసక్తి ఉన్న క్రీడల్లో రాణించాలని వైసీపీ నాయకులు బూదూరు జక్కయ్య అన్నారు. సోమవారం మండల పరిదిలోని బూదూరు యువకులకు క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమన్నారు. శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతో ఉపయోగ పడతాయన్నారు. ప్రతిఒక్కరూ క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు.

## 23 నుంచి ప్రారంభం కానున్న శ్రీ సిద్ధేశ్వరస్వామి ఉత్సవాలు

**- ఆలయ ధర్మకర్త రాజాపంపన్నగౌడ్ చేతుల మీదుగా వాల్‌పోస్టర్లు విడుదల**

**హొళగుంద, జనవరి 12, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హొళగుంద గ్రామంలోని కొండ గుహలో స్వయంభూగా వెలిసి కొలిచేవారికి కొంగు బంగారమై వరాలజల్లు కురిపిస్తున్న మహిమాన్వితుడు శ్రీ సిద్ధేశ్వరస్వామి ఉత్సవాలు ఈనెల 23వ తేదీన శుక్రవారం కంకణధారణతో ప్రారంభమై ఈనెల 30వ తేదీన వసంతోత్సవంతో ముగుస్తున్నట్లు ఆలయ ధర్మకర్త శ్రీ సిద్ధేశ్వరస్వామి ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాజా పంపన్నగౌడ్, భారత్ యూత్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు శివశంకర్‌గౌడ్, ల్యాండ్‌లార్డ్ హెచ్.అమరగౌడ్, ధర్మకర్త తనయుడు హెచ్.సిద్ధార్థగౌడ్‌లు తెలిపారు. సోమవారం హొళగుందలోని శ్రీ సిద్ధేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో శ్రీ సిద్ధేశ్వరస్వామి రథోత్సవ వాల్ పోస్టర్లను వారు భక్తులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త రాజాపంపన్నగౌడ్ మాట్లాడుతూ ఈనెల 23న శుక్రవారం కంకణ ధారణం, 26న సోమవారం నంది ఉత్సవం, 27న మంగళవారం గజోత్సవం, 28న బుధవారం మహా రథోత్సవం, 29న గురువారం లంకాదహణం, 30న శుక్రవారం వసంతోత్సవ కార్యక్రమం జరుగుతాయని తెలిపారు. వారం రోజులపాటు భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా శ్రీ సిద్ధేశ్వరస్వామి ఉత్సవాలు జరుగుతాయని వారు పేర్కొన్నారు. రథోత్సవం సందర్భంగా ఆలయాన్ని ముస్తాబు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు కొత్త బసప్ప, డాక్టర్ జగదీష్, అమరేశప్ప, కొట్రేష్, డిష్ మంజు, ఫణి, రవి, మహేష్‌గౌడ్ పాల్గొన్నారు.

## ప్రియా సిమెంట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**ప్యాపిలి, జనవరి 12, ప్రభాతవార్త :** మండలంలోని రాచర్ల, బోయిన్ చెరువుపల్లి, నేరేడుచర్ల గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సోమవారం ప్రియా సిమెంట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు.న్యాయ నిర్ణేతలుగా అనితరెడ్డి, మధుమిత వ్యవహరించారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న వారికి వారందరికీ కంసోలిడేట్ బహుమతులను అందించారు. విజేతలుగా నిలిచిన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను న్యాయ నిర్ణేతలు అందించినట్లు ప్రియ సిమెంట్ పిఆర్ఓ కోటేశ్వరరావు తెలిపారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**దేవనకొండ, జనవరి 12, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన దేవనకొండలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సోమవారం స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు ఎ.ఉచ్చీరప్ప, పి.రఘునాథ్, ఎం.రంగన్నలు స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద భారతీయ సనాతన ధర్మ ఔన్నత్యాన్ని 1893లో అమెరికాలోని చికాగో సర్వమత సమ్మేళన సమావేశంలో సోదర సోదరీమణులారా అనే ఆత్మీయ పలుకులతో ప్రారంభించి ప్రపంచంలోని మానవులందరూ ఒకే దైవాత్మ స్వరూపులని, శరీరాలు, లక్ష్యాలు, రంగులు, భాషలు, దేశాలు వేరైనా అందరి ఆత్మలు ఒకటేనని చెప్పారు. ప్రతిఒక్కరూ స్వామి వివేకానంద ఆశయ సాదన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు బ్రహ్మయ్య, రవీంద్రరెడ్డి, నాగరాజు, పరమేష్, రమేష్, రాజేంద్ర, మణి, ప్రశాంత్, గణేష్ పాల్గొన్నారు.

## టెంకాయల వేలం పూర్తి

**పత్తికొండ రూరల్, జనవరి 12, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పులికొండ గ్రామంలో వెలసిన శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో టెంకాయలు, తలనీలాల వేలమును దేవాలయ కార్య నిర్వహణ అధికారి వీరయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.వేలంలో టెంకాయలు విక్రయించుకొనుటకు లక్ష్మీనరసయ్య 25000 హెచ్చు ధరకు పాడి విక్రయహక్కు ను పొందారు. అదేవిధంగా దేవాలయం నందు తలనీలాలు పోగు చేసు భాగ్యలక్ష్మి 10 లక్షల 52వేల అత్యధిక ధరకు పాడి చేజిక్కించుకున్నారు. నందు సిబ్బంది , టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ చంద్రన్న, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## క్రిష్ణగిరిలో వివేకానంద జయంతి ఉత్సవాలు



**క్రిష్ణగిరి, జనవరి 12, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని క్రిష్ణగిరిలో వివేకానందుని జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ఏకల్ అభియాన్. పి-9 ప్రయాగ్ సభ్యుల బృందంచేత గ్రామ పురవీదుల గుండా ర్యాలీ నిర్వహించారు.వివేకానందుడి చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. నేటి యువత భావితరాలకు ఆదర్శంగా నిలిచి మంచి మార్గంలో నడవాలని అఖండ భార త్ ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలన్నారు. సంఘం సభ్యులు అభియా న్ ప్రముఖ్ సుధాకర్ ,సంచ్ ప్రముఖ్‌సత్యం, మాతాజీ, పూజిత, సహదేవుడు, మహేంద్రనా త్ తదితరులు పాల్గొన్నారు.

## వాకింగ్ ట్రాక్ నిర్మాణం పట్టణ ప్రజలకు అద్భుతం

**: పోలీస్ ఉద్యోగాలకోసం ఎదురుచూసే యువతకు ఎంతగానో ఉపయోగం.. : సీఐ ప్రవీణ్ కుమార్**



**బనగానపల్లె, జనవరి 12, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లాలోనే ఎక్కడా లేనివిదంగా బనగానపల్లె మున్సిపల్ గ్రౌండ్ లో రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సంకల్పం తో బిసి ఇందిరమ్మ రూ. 18 లక్షలు ఖర్చు చేసి తయారు చేయించిన వాకింగ్ ట్రాక్ నిర్మాణం పట్టణ ప్రజలకు అద్భుతం అని బనగానపల్లె పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. సోమవారం సీఐ వాకింగ్ ట్రాక్ ను పరిశీలించి తన సిబ్బందికి వాకింగ్ ట్రాక్ వల్ల ఉపయోగాలను వివరించారు. పోలీస్ ఉద్యోగాలకు వెళ్లే వారికి అందులో 800,400 మీటర్స్ రన్నింగ్ ఈవెంట్స్ ఉంటాయని అయితే ఉద్యోగాలకు ఎదురు చూస్తున్న యువకులు ఇక్కడ ప్రాక్టీస్ చేసుకొని పోలీస్ ఉద్యోగాలు సాధించవచ్చని అన్నారు. కార్యక్రమం లో ఎస్సై దుర్గారెడ్డి ఇతర సిబ్బంది ఉన్నారు.

## యువతకు స్ఫూర్తి దాత స్వామి వివేకానంద



**ఆదోని, జనవరి 12, ప్రభువార్త :** రెవెన్యూ భవనంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు యువ సంకల్పం అధ్యక్షులు బి వీరేష్, న్యాయవాది ఆధ్వర్యంలో ఘనంగా జరుపు కున్నారు. న్యాయవాదులు నెట్టకంటయ్య, లోకేష్ కుమార్ స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి అలాగే నెటకంటయ్య జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి యువతను ఉద్దేశించి మాట్లాడడం జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్షులు వీరేష్ మాట్లాడుతూ స్వామి వివేకానంద ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయుడు అలాగే ఆధ్యాత్మికవేత్త యోగ, ధ్యానము లో ప్రావీణ్యం కలవాడు. యువతను చెడు మార్గంలో పోకుండా మంచి మార్గంలో నడుచుకోవాలని మానవసేవే మాధవ సేవ అని కొని అనడం జరిగినది. స్వామి వివేకానంద జయంతి 1984 సంవత్సరంలో ప్రభుత్వం అధికారికంగా జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించడం జరిగినది. అప్పట్నుంచి ఇప్పటివరకు జనవరి 12న స్వామి వివేకానంద జాతీయ యువజన దినోత్సవం జరుపుకోవడం జరిగింది. స్వామి వివేకానంద స్వామి గురించి న్యాయవాదులు మరియు యువకులు అతని గొప్పతనం గురించి మాట్లాడడం జరిగినది. సమస్త సభ్యులు, సీనియర్ మరి జూనియర్ న్యాయవాదులు, ఈరప్ప, నజ్మా, కళ్యాణ్, వెంకటేశులు, మల్లికార్జున, ఆసిఫ్, కృష్ణ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



**ఆదోనిలీగల్, జనవరి 12, ప్రభాతవార్త;** ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి వయనాడ్ పార్లమెంట్ సభ్యురాలు ప్రియాంక గాంధీ 53వ జన్మదిన వేడుకలను సోమవారం ఆదోని పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ శ్రీమతి వై.ఎస్.షర్మిల ఆదేశాల మేరకు ఆదోని నియోజకవర్గ కో ఆర్డినేటర్ మనియర్ ఇర్ఫాన్ ఆధ్వర్యంలో కేకు కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ గారి మనవరాలు వారి పోలికలు వారి ధైర్య సాహసాలు పునికి పుచ్చుకుని నేటి ఇందిరాగాంధీ ప్రియాంక గాంధీ అని చెప్పారు. పేద బడుగు బలహీనవర్గాల ప్రజల కోసం, మహిళల అభివృద్ధి కోసం పాటుపడుతున్న మహోన్నతురాలన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారం చేపడుతుందని తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలను ప్రియాంక గాంధీ మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మునియార్ వలి, యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ మైనార్టీ సుహేల్, మైనార్టీ నాయకుడు రోషన్ జమీర్, యువ నాయకుడు అల్తాఫ్, ఐఎన్‌టీసీ రమీం, ఎస్సీ సెల్ మద్దిలేటి పాల్గొన్నారు.

## ఫ్యాక్టరీలపైన చర్యలు తీసుకోండి

**- ఫ్యాక్టరీలు విడుదల చేసే కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్న అమరావతినగర్ ప్రజలు**



**ఆదోని టౌన్, జనవరి 12, ప్రభాతవార్త;** ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 35వ అమరావతి నగర్ కాలనీలో గత రెండు నెలలుగా బూడిద వర్షం కురుస్తోందని కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ సోమవారం ఆదోని సబ్‌కలెక్టర్ అజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ ఎం.కృష్ణకు వినతి పత్రం అందించారు. కౌన్సిలర్ లలితమ్మ మాట్లాడుతూ దాదాపు 35 సంవత్సరాల క్రితం ప్రభుత్వం పట్టాలు ఇచ్చి ఏర్పాటు చేసిన అమరావతి నగర్ కాలనీలో గత రెండు నెలలుగా చుట్టూ ఉన్న ఫ్యాక్టరీల నుంచి వచ్చే బూడిద వల్ల విపరీతమైన వాయు కాలుష్యం అవ్వడమే గాకుండా ఇళ్లల్లోకి బూడిద చేరుతోందన్నారు. దీంతో అమరావతినగర్ ప్రజలు ఆ వాయు కాలుష్యమైన బూడిదను పీల్చడం వల్ల శ్వాస సంబంధమైన రోగాలబారిన పడుతున్నారని తెలిపారు. రోజు వారి వాడకానికి నిల్వ ఉంచుకున్న నీటిలో కూడా ఈ బూడిద కలిసి చర్మ సంబంధమైన వ్యాధులు పెరిగి పోతున్నాయని లలితమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ నాయకులు వెల్లాల మధుసూదనశర్మ, పరశురాం, రియాజ్, శ్రీనివాసులు, నాగేష్ పాల్గొన్నారు.

## హేతుబద్ధమైన అభ్యుదయవాది స్వామి వివేకానంద

**- ఉషోదయ గ్రామీణాభివృద్ధి సంస్థ అధ్యక్షులు సి.హెచ్.నాగరాజ్**



**హొళగుంద, జనవరి 12, ప్రభాతవార్త;** హేతుబద్ధమైన అభ్యుదయవాది స్వామి వివేకానంద అని ఉషోదయ గ్రామీణాభివృద్ధి సంస్థ అధ్యక్షులు సి.హెచ్.నాగరాజ్ పేర్కొన్నారు. మండలకేంద్రమైన హొళగుందలోని సీజనల్ హాస్టల్‌లో సోమవారం స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద భారతీయ సనాతన ధర్మ ఔన్నత్యాన్ని 1893లో అమెరికాలోని చికాగో సర్వమత సమ్మేళన సమావేశంలో సోదర సోదరీమణులారా అనే ఆత్మీయ పలుకులతో ప్రారంభించి ప్రపంచంలోని మానవులందరూ ఒకే దైవాత్మ స్వరూపులని, శరీరాలు, లక్ష్యాలు, రంగులు, భాషలు, దేశాలు వేరైనా అందరి ఆత్మలు ఒకటేనని చెప్పారు. ప్రతిఒక్కరూ స్వామి వివేకానంద ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద బోధనలు యువతకు మార్గదర్శకమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోహెబ్, దుర్గయ్య, సీజనల్ హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థికసహాయం

**: 1999-2000 బ్యాచ్‌కు చెందిన పదోతరగతి మిత్రులు ఆర్థిక చేయూత..**



**వెల్దుర్తి, జనవరి 12, ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలం మంగంపల్లికి చెందిన మిత్రుడు యల్లయ్యఆచారి కిడ్నీ సంబంధ వ్యాధితో గత నెల డిసెంబర్5న మరణించాడు. ఈ మరణవార్త విన్న 1999-2000వ బ్యాచ్‌కు చెందిన పదో తరగతి మిత్రులు కొందరు ఆ కుటుంబానికి ఆర్థిక చేయూతను అందించాలని సంకల్పించారు.తమతో చదువుకున్న మిత్రుడు కుటుంబానికి వారు సోమవారం రూ.25వేల రుపాయల నగదును ఆర్థికసహాయంగా అందజేశారు.మిత్రుని గ్రామమైన మంగంపల్లికి మిత్రులు చేరుకొని కుటుంబసభ్యులను ఓదార్చి తమ వంతు నగదును వారికి అందించి మానవత్వం చాటుకున్నారు.

## మట్కా ఆడితే..జీవితాలు మటాష్.. : ఎస్ఐ రమేష్‌రెడ్డి

**: మట్కారాయుళ్లు అరెస్ట్..రూ.32,443లు సాధీనం...**



**కోసిగి, జనవరి 12, ప్రభాతవార్త** మహమ్మారి మట్కాను ఆడి జీవితాలను మటాష్ చేసుకోరాదని, మట్కా జోలికి వెళ్లకుండా జీవితాలను పదిలం చేసుకోవాలని ఎస్ఐ రమేష్‌రెడ్డి అన్నారు.. సోమవారం మండల పరిధిలోని వందగల్లు గ్రామానికి చెందిన శ్రీరాములు, కోసిగిలోని వడ్డేగేరికి చెందిన కృష్ణ మట్కారాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు..అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ జీవితాలను ఛణంగా పెట్టి జూదం లాంటివాటి జోలికి వెళ్లకుండా ఈ వ్యసనం నుండి బయటపడి కుటుంబాలను నాశనం చేసుకోరాదన్నారు.. ముఖ్యంగా మట్కా వంటి జూదం లాంటి అసాంఘీక కార్యకలాపాలను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్ప వన్నారు.. దీనికి తోడు మట్కా ఆడేవారికి మధ్యవర్తిత్వం వహించే వారిపై, బెట్టింగ్‌లో పాల్గొనే వారిపై కూడా కఠిన చర్యలుంటాయని తెలిపారు. మట్కా ఆడుతున్న వందగల్లుకు చెందిన శ్రీరాములు, వడ్డేగేరి కృష్ణ మట్కా రాస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు పోలీసులు వారిపై దాడి చేయడం జరిగిందన్నారు.. ఈ దాడుల్లో వారి నుండి రూ.32,443లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు..అంతేకాక మట్కా చీటీలు, మట్కా రాయడానికి ఉపయోగించిన పెన్నులను కూడా స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.. కోసిగి మండలంలో ఎక్కడైనా మట్కా అక్రమ జూదం లేదా చట్ట విరుద్ధమైన కార్యకలాపాల గురించి ప్రజలకు తెలిస్తే వెంటనే 9121101155 అనే సెల్‌కు సమాచారం అందించి సహకరించాలని ఎస్ఐ కోరారు.. ఈలాంటి సమాచారం అందించిన వారి పేర్లు రహస్యంగా ఉంచుతామన్నారు..

## నేడే మండల సర్వసభ్య సమావేశం

**హొళగుద, జనవరి 12, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హొళగుందలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ తంబాకు నూర్జహాన్ అధ్యక్షతన జరిగే మండల సర్వసభ సమావేశానికి అన్నిశాఖల అధికారులు హాజరుకావాలని ఎంపీడీఓ విజయలలిత అన్నారు. సోమవారం ఎంపీడీఓ విలేకరులతో మాట్లాడుతూ మంగళవారం ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం ఉంటుందని, అన్నిశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలన్నారు. వివిధ ప్రగతి నివేదికలను అధికారులు రావాలన్నారు.

## అహోబిలంలో ఘనంగా స్వాతినక్షత్ర వేడుకలు



**ఆళ్లగడ్డ, జనవరి 12, ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో శ్రీలక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో సోమవారం స్వాతి నక్షత్ర వేడుకలు వేదపండితులు ఘనంగా నిర్వహించారు. దిగువ అహోబిలంలో ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలన్ తమ బృందంతో సుదర్శన హోమం నిర్వహించారు. ఉత్సవమూర్తులు శ్రీప్రహ్లాదవరదస్వామి,శ్రీదేవి భూదేవి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు.

## కేంద్రం తాన అంటే రాష్ట్రంలో తందాన కొడుతున్నారు



**రుద్రవరం జనవరి 12, ప్రభాతవార్త:** నేడు దేశ పరిపాలనలో కేంద్ర ప్రభుత్వం తాన అంటే రాష్ట్ర ప్రభుత్వం తందాన కొడుతుందని ఇది నేడు మనదేశ ప్రజల దౌర్భాగ్యమని నంద్యాల జిల్లా సిపిఐ కార్యదర్శి రంగనాయుడు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శత వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా జీపు జాత నిర్వహించారు. మండల శాఖ కార్యదర్శి బాలనంసింహుడు అధ్యక్షతన మండల కేంద్రం రుద్రవరంలోని అమ్మవారిశాల నాలుగు రోడ్ల కూడలిలో కళాజాత బృందంచే గీతాలను అలపించారు. అనంతరం పలువురు సిపిఐ నాయకులు మాట్లాడుతూ బానిస ఉక్కు సంకెళ్ళమధ్య నగిలిపోతున్న భారతవనికి విముక్తి కల్పించి దేశ స్వాతంత్ర్యానికై పోరాటాలు చేసి సమాజానికి ఊపిరిపోసిన భారతీయ కమ్యూనిస్టు నేడు శతవసంతాలు పూర్తిచేసుకొని లక్షలాది మంది ప్రజలతో నిర్వహించే భారీ బహిరంగ సభ శతవసంతాలు బహిరంగ సభను దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు. విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలను నీరుగారుస్తు జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకాన్ని ఎత్తివేసే కుట్రలో భాగంగా పేరు మార్చారన్నారు. కష్టజీవులకు ఆహారం అందిస్తున్న మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామి పథకాన్ని నీరుగారిస్తే మరో ఉద్యమ పోరాటం చుస్తారని వారు హెచ్చరించారు. జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫకృద్దీన్, సిపిఐ తాలూక కార్యదర్శి కొమ్ము భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యులు రాధకృష్ణ, నాగరాముడు, భార్గవ్, ఏఐటియుసి జిల్లా నాయకులు మురళీధర్, నాయకులు మధు, పాములేటి, పెద్దారెడ్డి, మౌలాలి, ప్రజా నాట్యమండలి కళాకారులు నాగరాజు, వాసు, విజయ్, రమేష్

# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించండి

**- రెవిన్యూ క్లినిక్ ద్వారా 178 అర్జీలు**
**- పీజీఆర్ఎస్‌లో 328 దరకాస్తుల స్వీకరణ**
**- జిల్లా రెవిన్యూ అధికారి రామునాయక్**



**నంద్యాల,జనవరి 12, ప్రభాతవార్త ప్రతినిధిః** ప్రజా వినతులను సత్వరమే నాణ్యతతో పరిష్కరించేలా అధికారులు కృషిచేయాలని జిల్లా రెవిన్యూ అధికారి డి రామునాయక్ జిల్లా అధికారులను అదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన ప్రజా పరిష్కారవేదిక కార్యక్రమంలో డిఆర్వోతో పాటు జిల్లా పరిషత్ డిప్యూటి సీఈవో సుబ్బారెడ్డి, డిఆర్‌డిఏ పీడీ శ్రీదర్‌రెడ్డి ఇతర అధికారులు జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించారు. అదేవిధంగా రెవిన్యూ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలకు సంబంధించిన 178 దరకాస్తులను స్వీకరించారు. ఈసందర ్భంగా డిఆర్వో మాట్లాడుతూ ప్రజా వినతుల పట్ల ప్రత్యేక దృష్టిసారించి వాటిని త్వరగా నాణ్యతతో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను అదేశించారు. అదేవిధంగా అర్జీల పరిష్కరంలో బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండా నిర్ణిత గడువులోగ అర్జీల పరిష్కారంపై దృష్టిసారించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా అర్జీల పరిష్కారవిషయంలో ఎంతో చిత్తశుద్ధితో వ్యవహారిస్తుందని సదరు విషయాన్ని దృష్టిలో వుంచుకొని అర్జీదారులు ఇచ్చిన అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారణ దిశగా కృషిచేయాలన్నారు. రీ ఓపెన్ అర్జీలను సంబంధిత అర్జీదారితో మాట్లాడి విషయాని ్న పూర్తిగా తెలుసుకొని పరిష్కరిస్తామన్న నమ్మకానికి వారికి కలిగించాలన్నారు. రెవిన్యూ క్లినిక్స్ ద్వారా స్వీకరించిన 178 అర్జీల్లో అడంగల్ సవరణకు సంబంధించి 50 చుక్కల భూముల క్రమబద్ధీకరణకు, 50 అసైన్డ్ మరియు భూ అక్రమణకు సంబంధించి 32 రెవిన్యూ-కోర్టు విచారణలకు సంబంధించి 18, సర్వే-రీసర్వేకు సంబంధించి సమస్యలు 23, దేవాదాయ, వక్ఫ్‌భూములకు సంబంధించి 5 దరఖాస్తులు అందాయన్నారు. పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించి కొన్ని ప్రజా సమస్యలు మహానంది మండలం గాజులపల్లె గ్రామానికి చెందిన రహమత్ బీ తన భర్త అనారోగ్యంతో మరణించినందు వల్ల వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ డిఆర్వోకు అర్జీ సమర్పించారు. కొలిమిగుండ్ల మండల తిమ్మనాయిని పేట గ్రామానికి చెందిన తిరుమలగారి కొండయ్యకు గ్రామంలో సర్వే నం.234/2లో 0.50 ఎకరాల ఎన్‌హెచ్ రహదారికి పోవడం జరిగిందని అందుకు సబంధించిన నష్టపరిహారం ఇప్పించగలరని డిఆర్వోకు ధరఖాస్తు అందజేశారు. ఈకార్యక్రమంలో మొత్తం 328 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు సమర్పించారు. స్వీకరించిన అర్జీలన్నింటిని నిర్ణిత గడువులోగ పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తు తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టరు అదేశించారు.

# జంట హత్య కేసులో 13 మంది అరెస్ట్,రిమాండ్.

**ఎమ్మిగనూరు. రూరల్ జనవరి 12 ప్రభాత వార్త:**



ఎమ్మిగనూరు మండల పరధిలోని ్నకదనాతి గ్రామంలో జరిగిన జంట హత్య కేసు లో డి.ఎస్.పి భార్గవి మత్రివాడ పర్యవేక్షణలో రూరల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి ఎస్పై శ్రీనివాసులు సిబ్బంది సమాచారంతో నిన్న ఐదున్నర గంటల సమయంలో కృషి విజ్ఞాన కేంద్రం ఆపోజిట్ నర్సరీ లో దాక్కున్న 13 మందిని చాకచక్యంగా పట్టుకొని అరెస్ట్ చేసి రిమాండ్ చేశారు, సోమవారం ఈ సందర్భంగా రూరల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం నందు డీఎస్పీ భార్గవి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జంట హత్య కేసులో జరిగిన విషయం అందరికి తెలిసిన విధితమే అయితే గత రెండు సంవత్సరాల క్రితం మంచినీటి కొరకు జరిగిన సంఘటన విషాదంలో బోయరవి, నరసింహు లును కొట్టి చంపి రెండు సంవత్సరాలుగా రిమాండ్లో ఉన్న వీరు రావడం జరిగింది, 2025 లో దసరా పండుగ సందర్భంగా ఊరిలోకి రావడంతో దాయదులు పాత కక్షలు దృష్టిలో పెట్టుకొని వారు ఉన్న సంఘటనలను ప్రత్యేక దృష్టి పెట్టి వారు దాదాపు 25 మంది వారిపై మరునాయిదాలతో దాడి చేయగా ఒకరిని ఇంట్లో మరొకరుని పొలంలో హత్య చేయడం జరిగింది వీరితోపాటు ముగ్గురుని కూడా తీవ్ర గాయాలు పాలు చేశారు పరారీలో ఉన్న వీరిని వెంకటగిరి గ్రామ సమీపంలో ఉన్న ఇటుకల బట్టి దగ్గర 12 మందిని, అలాగే నిన్న సాయంత్రం కృషి విజ్ఞానం దగ్గర 13 మందిని అరెస్టు చేశామని తెలిపారు.వారి దగ్గర ఉన్న మరునాయిదాయలతో, రెండు వేట కొడవళ్ళు ఒక గొడ్డలి నాలుగు పట్టెడు కట్టెలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. వీరిలో బిక్కి శివశ ంకర్, బిక్కి ధర్మ,బిక్కి లక్ష్మన్న,బిక్కి వెంకటేష్, బిక్కి కేశవ్,బిక్కి మహేంద్ర,బోయ నర్సి ంహులు,బిక్కి మారిన్న,విక్కి రాముడు, బోయ బిక్కి లక్ష్మన్న,బోయ బిక్కి మారన్న, బిక్కి కేశన్న,బోయ బిక్కి కేశవ్, లు ఉన్నారు. ఈ కార్యక్రమం లో రూరల్ హెడ్ కానిస్టేబుల్ బీరప్ప, చంద్ర, ప్రేమన్న,కానిస్టేబుల్ తిప్ప న్నా, ఫయాజ్, సర్వేశరెడ్డి,మల్లయ్య, జి తిప్పన్న, రమేష్, తుకారాం,శివ ప్రకాష్, సుధా కర్‌లను డిఎస్పి భార్గవి అభినందించారు.

## కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో స్వామి వివేకానంద వేడుకలు



**కర్నూలు హాస్పిటల్ జనవరి 12 ప్రభాతవార్త :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, స్వామి వివేకానంద జయంతి సందర్భంగా రక్తదాన కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం ఆనందకరమని తెలిపారు. యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకుని లక్ష్యసాధనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రక్తదానం వంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెథాలజీ హెచ్.ఓ.డి డా. బాలేశ్వరి, అసోసియేట్ ప్రొఫెసర్ డా. శైలజ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. శహనాజ్, నర్సింగ్ సూపరింటెండెంట్ సావిత్రిబాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది..

**: ఎంపీ బస్తిపాటి నాగరాజు**



**కర్నూలు జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు...ఎమ్మిగనూరు మండలం బనవాసి గ్రామానికి చెందిన కురువ శ్వేతకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని ఆయన పంచలింగాలలోని తన స్వగృహంలో అందజేశారు... శ్వేత గత కొద్ది రోజుల కిందట అనారోగ్యానికి గురై ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంది..అనంతరం వైద్య ఖర్చుల కోసం ఎంపీ నాగరాజు ను సంప్రదించి, ఆయన సిఫార్సు తో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా రూ.1,16,553 మంజూరు అయ్యాయి...ఈ మేరకు లబ్దిదారురాలికి సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కును అందజేసిన ఎంపీ, ఆపదలో ఉన్న వారికి సీ.ఎం చంద్రబాబు అండగా నిలుస్తున్నారని తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ .. పేదల వైద్యానికి భరోసా..!

**: చిన్నకడబూరు, నలేకల్ , హెచ్ మురవణి , గ్రామ ప్రజలకు చెక్కులు పంపిణీ ..**
**: హాజరైన పెద్దకడబూరు మండల టిడిపి నాయకులు**



**పెద్దకడబూరు జనవరి 12 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి సహాయనిధి కింద అందించే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పేద ప్రజల వైద్యానికి భరోసాగా నిలుస్తాయని మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ రాఘవేందర్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు బసలదొడ్డి ఈరన్న జిల్లా జనరల్ సెక్రెటరీ బొగ్గుల ఏసేపు లు అన్నారు సోమవారం మండల పరిధిలో చిన్నకడబూరు నౌలేకల్, హెచ్ మురవణి గ్రామాలనకు చెందిన ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్కులు పంపిణీ చేశారు చిన్నకడబూరు గ్రామానికి చెందిన తోకమ్మగారు ఉసేనమ్మకు 20 వేలు నౌలేకల్ గ్రామానికి చెందిన బోయ శకుంతమ్మకు 20,000 లు,హెచ్ మురవణి గ్రామానికి చెందిన మాల ఉరుకుందమ్మకు 37, వేలు చెక్కులను వారు పంపించేశారు సందర్భంగా వారు మాట్లాడుతూ సొంత ఖర్చులతో వైద్యం చేయించుకున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్కులు మంజూరు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల టిడిపి నాయకులు మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎంజి నరసన్న కోసిగి మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ కలగట్ల లక్ష్మన్న నాగేష్ రాజు దుమ్మల శివ సత్య గౌడ్ చెన్నకేశవ మూర్తి తదితరులు పాల్గొన్నారు

## ఈ.ఎస్.ఐ హస్పిటల్ ఏర్పాటుకు వినతి

**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి12, ప్రభాతవార్త :**



శ్రీశైలం మండలం పరిదిలో ఈ.ఎస్.ఐ వైద్యశాలను ఏర్పాటు చేయాలని హిందు సంఘాలు, ట్రెడ్ యూనియన్ నాయకులు ఎ.కాశయ్య ఏంపి బైరెడ్డి శబరికి వినతిపత్రంను అందజేసినట్లు తెలిపారు.శ్రీశైలం మండలంలో ఉన్న ప్రతి కార్మికుడికి ఈఎస్ఐ స్కీం రికవరీలు జరిగే విధంగా చూడలని పేర్కన్నారు.కార్మికశాఖ అధికారులు కార్మికులకు న్యాయం జరిగేలా చూడాలని విన్నవించారు. ఏంపి స్పందిస్తూ సంబందింత అధికారులకు తగు సూచనలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని పేర్కన్నారు.

# గోకులషెడ్లను.. సద్వినియోగం చేసుకోవాలి

**ప్యాపిలి జనవరి12, ప్రభాతవార్త:**



పశువుల సంరక్షణ, పెంపకం కోసం ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న గోకులషెడ్లను సద్వినియోగం చేసుకోవాలని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి కోరారు. మండలంలోని ఎన్.రంగాపురం, మాధవరం గ్రామాలలో గోకుల షెడ్లు, సిసి రోడ్లను సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ పాడి రైతులకు పాడి పశువులు గొర్రెలు మేకలు, కోళ్లకు ఎండ, వర్షాల నుండి సురక్షితమైన వసతి కల్పించడం కోస గోకుల షెడ్ల పథకంను ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. రైతులు పదిశాతం చెల్లిస్తే చాలు మిగతా 90శాతం ప్రభుత్వమే చెల్లిస్తుందని పేర్కొన్నారు. పశువులకు సురక్షితమైన వసతి కల్పించి రైతులకు ఆదాయ వనరులు ఆర్థిక అభివృద్ధి పెంచడమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు ప్రతి గ్రామంలో సిసి రోడ్లను వేయించి గ్రామ అభివృద్ధికి పాటుపడుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ వై నాగేశ్వరరావు యాదవ్, ఎంపిడిఓ, పంచాయతీ రాజ్ అధికారులు పశుసంవర్ధక శాఖ అధికారులు, గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## శివరాత్రి బ్రహ్మోత్సవాలకైనా.. పాలక మండలి నియమాపకం జరిగేనా..?

**కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయి 18 నెలలు గడిచిన కనిపించని పాలకమండలి**

**నంద్యాల, జనవరి 12,ప్రభాతవార్త ప్రతినిధి :**



దేశములోని శైవ క్షేత్రాల్లో ఎంతో ప్రసిద్ది చెందిన మహానంది దేవస్థానము ఒకటి అలాంటి దేవస్థానమునకు పాలక మండలి లేక ఏకంగా 18 నెలలు గడిచిన చైర్మన్ ఎంపికకు మోక్షం లేదు.కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడి దాదాపు 2సంవత్సరాలు దాటుతుంది. కాని అలాగే శివరాత్రి బ్రహ్మోత్సవాలు అతి త్వరలో నిర్వహించనున్నారు. కాని దేవస్థానమునకు నేటికి సారథి లేక పోవడము బాదాకరము అయితే కూటమిలో బిజేపి, తెలుగు దేశం, జనసేన పార్టిలు ఉన్నాయి. ఇక్కడ అందరూ మ హానందిదేవస్థానము పదవి కావాలని పట్టుతున్నారు. కుటమి ప్రభుత్వం అదికారములోకి వచ్చినప్పటి నుండి పలువురు తెలుగు తమ్ముళ్లు చైర్మన్ పదవి కావాలని యంయల్ఎ బుడ్డా రాజశేఖరరెడ్డి ముందు ప్రస్థావించారు. అలాగే కావాలని వత్తిడి కూడా పెంచారు. అయితే రాజశేఖరరెడ్డి కూడా టిడిపికి అత్యదిక కాలం నుండి పని చేసిన మహానంది మండలంలోని ప్రదాన నాయకులకు చైర్మన్ ,మెంబర్లుగా నియమించాలని అదిష్టానమును కోరినట్లు తెలుస్తోంది,. అయితే ఇక్కడ మరో రెండు పార్టిలోతో ముడి పడిఉన్నది కాబట్టి ప్రభుత్వం అంత వేగముగా నిర్ణయం తీసుకోలేక పోతుందని సమాచారము. దీనికి తోడు ఇక్కడున్నజనసేన నాయకులు కూడా చైర్మన్ పదవి కావాలని పార్టి అదినాయకుడు ప్రస్తుత రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముందుపట్టు పడుతోందిన సమాచారము. అయితే దేశములోనే అత్యంత ప్రాదాన్యత కలిగిన శ్రీశైలం దేవస్థానము పదవి బిజేపికి ఇచ్చారు.అందుకే మహానంది చైర్మన్ పదవి తెలుగు దేశంకు ఇవ్వాలని యంయల్ఎ రాజశేఖరరెడ్డి అదిఫష్టానము వద్ద కోరినట్లు సమాచారము.కూటిమితో ఉన్నాము కాబట్టి అందిరినీ ఒప్పించాలని కూటమి దర్మము పాటించాలని అదిష్టానము పెండింగులో ఉంచినట్లు సమాచారము మొత్తం మీద శివరాత్రి బ్రహ్మోత్సవాలకైన కూటమి ప్రభుత్వం కూటమి దర్మము పాటించి మహానంది దేవస్థానమునకు సారథిని నియమించి ఉత్సవాలు సజావుగా జరిపించాలని నియోజక వర్గం ప్రజలు కోరుతున్నారు.

## పేదల పక్షపాతి... సీఎం చంద్రబాబు : టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి

**- 250 మందికి రూ.1.59 కోట్లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ**

**మంత్రాలయం, జనవరి 12, ప్రభాతవార్త;**



పేదల పక్షపాతి సీఎం చంద్రబాబునాయుడు అని, పేదల సంక్షేమానికి అహర్నిశలు శ్రమిస్తున్నారని మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద 250 మందికి రూ.1.59 కోట్లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి, సోదరుడు మంత్రాలయం సొసైటీ చైర్మన్ ఎన్.రామకృష్ణరెడ్డి, యువ నాయులు ఎన్.రాకేష్‌రెడ్డి చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ ప్రజల కష్టం ప్రభుత్వ బాధ్యత అని, అవసర సమయంలో అండగా నిలిచేదే మా కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రస్తుతం 9వ సారి 81 మంది లబ్దిదారులకు మొత్తం రూ.43,96,022 విలువైన చెక్కులను అందించినట్లు చెప్పారు. కోసిగి మండలంలో 38 మంది లబ్ధిదారులకు రూ.12,31,536, కౌతాళం మండలంలో 24 మంది లబ్ధిదారులకు రూ.17,39,008, మంత్రాలయం మండలంలో 10 మంది లబ్ధిదారులకు రూ.9,05,452, పెద్దకడబూరు మండలంలో 9 మంది లబ్ధిదారులకు రూ.5,14,626 అందజేశామన్నారు. ఇది కేవలం సంఖ్య మాత్రమే అంకె కాదన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు భరోసా, ప్రమాదాల్లో చిక్కుకున్న వారికి భారీ ఊరట కల్పిస్తామన్నారు. ఆర్థికంగా నిలబడలేని పేద ప్రజలకు ప్రభుత్వం అండగా ఉందన్నారు. నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఇప్పటివరకు 250 మంది లబ్ధిదారులకు రూ.1,59,44,626 ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షులు గోపాల్‌రెడ్డి, ముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, చావడి వెంకటేష్, నాలుగు మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు శ్రీనందీశ్వర, కాశీశ్వర స్వాములవారి తిరుణాల ప్రారంభము

**పగిడ్యాల, జనవరి 13,ప్రభాతవార్త :**



నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం పడమర ప్రాతకోటలో వెలసిన శ్రీనందీశ్వర,కాశీశ్వర స్వాములవారి మంగళవారం తిరుణాల ప్రారంభమవుతుందనీ ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం తిరుణాల సంబంధించిన వివరాలను వివరించారు. పూజా ఉత్సవ కార్యక్రమాలు 8వతేదీ గురువారం అన్నపూర్ణ విశ్వేశ్వరస్వామివారి మేటి సేవలు సాయంత్రం నుండి ప్రారంభమయ్యాయి. 12న బహుళ నవమి సోమవారం మేటి సేవలు నిర్వహించారు. 13న దశమి మంగళవారం శ్రీఅన్నపూర్ణ కాశీవిశ్వేశ్వర స్వామి వారు పెండ్లికొడుకు రాత్రి 12 శిరస్సుల నాగేంద్ర వాహనంపై గ్రామంలో ఊరేగింపు, 14న ఏకాదశి బుధవారం ఉదయం శ్రీఅన్నపూర్ణ కాశీవిశ్వేశ్వర స్వామివారల కళ్యాణం, రాత్రి నందివాహనముపై ప్రభోత్సవం, 15న ద్వాదశి గురువారం సాయంత్రం 6గంటలకు శ్రీఅన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర స్వామి వారల రథోత్సవం, 16న త్రయోదశి శుక్రవారం సాయంత్రం నందివాహనంపై శ్రీస్వామివారి పారువేట ఉత్సవం,జరుగుతుందనీ, ప్రజలందరు పాల్గొని విజయవంతంచేయాలనీ ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు.



## అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు



**ఆత్మకూరు జనవరి 12 ప్రభాతవార్త** పట్టణంలో ఎన్టీఆర్ కేవీకే స్టేడియం లో సోమవారం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా అధ్యక్షతన సంక్రాంతి సంబరాల సాంప్రదాయ క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా శ్రీశైలం నియోజకవర్గ టీడీపీ నాయకులు యుగంధర్ రెడ్డి, పట్టణం ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం భాష మైనార్టీ టిడిపి సీనియర్ రాష్ట్ర నాయకులు పఠాన్ నాగూర్ ఖాన్ లు సంక్రాంతి క్రీడల్ని ప్రారంభించారు ముందుగా మహిళలకు ముగ్గుల పోటీల తోపాటు వివిధ రకాల సంక్రాంతి క్రీడలను నిర్వహించారు అనంతరం ఏర్పాటుచేసిన సమా వేశంలో తెలుగు తమ్ముళ్లు మాట్లాడుతూ ఆత్మకూరు స్టేడియం అన్ని విధాలుగా క్రీడాకారులకు అవకాశాలు కల్పిస్తున్నారని రాష్ట్రం లో ఎక్కడ లేని విధంగా స్టేడియం లో 8 రకాల క్రీడలు నిర్వహించడం గర్వించదగ్గ విషయ మన్నారు. క్రీడాకారులకు అందుబాటులో ఉంటూ వారిని జిల్లా రాష్ట్ర జాతీ య స్థాయిలో లో పాల్గొనేలా చేస్తున్న పస్పిల్ మున్నా ను అభినందించారు. విజేతలకు ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారిని నాగజ్యోతి, తహసీల్దార్ రత్న రాధిక చేతుల మీదుగా బహుమతులు అందించారు.

## అవుకు ఎస్సైగా బాధ్యతల స్వీకరణ..

**అవుకు జనవరి 12 ప్రభాతవార్త:**



కర్నూలు తాలూకాలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న జి అశోక్ అవుకు పోలీస్ స్టేషన్కు బదిలీ అయ్యారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్లో సోమవారం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన ఎస్సైకి పోలీస్ సిబ్బంది స్వాగత పలికారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎల్లప్పుడూ పోలీసు నిఘా ఉంటుందని, అల్లరి మూకలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## స్వచ్ఛ్ గ్రామపంచాయతీగా జూటూరు గ్రామం



**పత్తికొండ రూరల్ జనవరి 12, ప్రభాతవార్త :** మండల పరిధిలోని జూటూరు గ్రామ పంచాయతీని మునుముందు పరిశుభ్రంగా ఉంచి ఎల్లప్పుడూ స్వచ్ఛ గ్రామపంచాయతీ గానే తీర్చిదిద్దుతామని జూటూరు సర్పంచ్ కే జయశ్రీ. అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామ పంచాయతీ కార్యక్రమంలో భాగంగా శుక్ర, శని ఆదివారాల్లో జూటూరు గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ దుర్గాభవాని, సర్పంచు జయశ్రీ ఆధ్వర్యంలో గ్రామంలోని రోడ్లను,మురికి కాలువలు శుభ్రపరిచి జెసిబి ద్వారా రోడ్ల ఇరువైపులా ఉన్న కంప చెట్లను తొలగించి రోడ్ల విస్తరణ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని మునుముందు పరిశుభ్రంగా ఉంచి అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామని అన్నారు. స్వచ్ఛ గ్రామ పంచాయతీ కొరకు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది,ఫీల్డ్ అసిస్టెంట్, టిడిపి నాయకులు కె భాస్కర్ రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## ప్రతి ఫీర్యాదుకు సత్వరమే పరిష్కారం



**కర్నూలు మున్సిపల్, జనవరి 12, ప్రభాతవార్తః** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార ్యక్రమానికి వచ్చే ప్రతి ఫిర్యాదుకు సత్వరమే పరిష్కారమార్గం చూపాలని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి అదేశించారు. సోమవారం స్థానిక ఎస్‌బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సంస్థ సమావేశ భవనంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ విభాగాలకు సంబంధించిన 21 అర్జీలు రాగ వాటి చట్టపరిధిలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని డిప్యూటి కమిషనర్ అర్జీదారులకు హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్‌రెడ్డి, డిసిపి వెంకటరమణ, ప్రజారోగ్య అధికారి డా.నాగశివ ప్రసాద్, ఆర్ఓ జునైద్, టీడ్కో అధికారి పెంచలయ్య, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డులో, నా ఫెడ్ ఆధ్వర్యంలో కందుల కొనుగోల కేంద్రం ఏర్పాటు

**కర్నూలు అర్బన్ జనవరి 12 ప్రభాతవార్త :** రైతు సోదరులకు శుభవార్త కర్నూలు వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో నా ఫెడ్ వారి ఆధ్వర్యంలో జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ద్వారా కందుల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఆర్. జయలక్ష్మి తెలిపారు. ఈ కొనుగోలు కేంద్రంలో కందులను క్వింటాలుకు రూ.8,000/ మద్దతు ధరతో కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. కావున కంది పంటను విక్రయించదలచిన రైతులు తప్పనిసరిగా ఈక్రాప్‌లో నమోదు చేసిన సర్టిఫికేట్‌ను తీసుకొని రావాలని సూచించారు. అలాగే కందులలో తేమ శాతం (మాయిచర్) పరీక్షించేందుకు నమూనాలను తీసుకొని కొనుగోలు కేంద్రానికి రావాలని రైతులకు సూచించారు. ప్రభుత్వ మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు రైతులకు విజ్ఞప్తి చేశారు. కావున రైతు సోదరులు ఈ సదా అవకాశాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా మార్కెట్ కమిటీ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు.